

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 11-7-2025 పేజీలు: 17

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల

# సహకారం అవసరం

### పీటీఎం కార్యక్రమంలో కలెక్టర్ హారేంధిర ప్రసాద్





**విశాఖపట్టణం, జూలై 10, మేజర్ న్యూస్:** పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరమని, వారే తొలి గురువులని.. వారి అలవాట్లు, నడవడికే పిల్లలపై చాలా ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. చిన్నారులకు రోజూ ప్రత్యేక సమయం కేటాయించాలని, పాఠశాల నుంచి వచ్చాక కుశల ప్రశ్నలతో వారిని ఉత్తేజపరచాలని సూచించారు. (తరువాయి 2వ పేజీలో)



## గిరి ప్రదక్షిణకు బందోబస్తు

# వైఫల్యం!

- గందరగోళం సృష్టించిన ట్రాఫిక్ ఆంక్షలు
- కిలో మీటర్ పొడువునా ట్రాఫిక్ జామ్
- ట్రాఫిక్ లో చిక్కుకున్న అంబులెన్స్‌లు
- పలువురు రోగుల అవస్థలు
- వాహనదారుల ఇబ్బందులు
- సీపీ పనితీరు బాగున్నా.. ప్రతి చోట కింద స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం
- నిర్వహణ ఏర్పాట్లపై భక్తుల ఆగ్రహం
- అట్టర్ ఫ్లాప్ లో మొన్న చందనోత్సవం.. నేడు గిరిప్రదక్షణ

7వ పేజీలో

# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





**విశాఖపట్నం, జూలై 10, మేజర్ న్యూస్ :** విశాఖ మహా నగరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుంచి నగరం లోని పలు సాయి బాబా ఆలయాల్లో భక్తి శ్రద్దలతో వేడుకలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బాబాకు మొక్కులు చెల్లించి పూజలు చేశారు. నగరంలోని ఈస్ట్ పాయింట్ కాలనీ సాయిబాబు గుడిని అలంకరణతో నింపారు.

సీతమ్మ ధార బాబా మందిరం, అక్కయ్య పాలెం మెయిన్ రోడ్డు లోని సాయి బాబా ఆలయం, రైల్వే న్యూ కాలనీ లోని సాయిబాబా ఆలయాలు, గాజువాక, భీమిలి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. అన్ని ఆలయాల్లోనూ భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు.

# సీఎం అవుతా.. చంద్రబాబులా మంచి పనులు చేస్తా..

### ఆనందపురం హైస్కూల్ మెగా పి.టి.ఎం.లో అబ్బురపరిచిన విద్యార్థి గోపీ

**విశాఖపట్టణం, జూలై 10, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే వస్తేనే వెనక ఇంతమంది వస్తున్నారు. సీఎం అయితే ఇంకా ఎక్కువమంది వస్తారు. నేను కూడా సీఎం నయ్యి చంద్రబాబు నాయుడిలా రాష్ట్రంలో మంచి పనులు చేస్తా.. అంటూ ఆనందపురం హైస్కూల్లో గోపీ అనే విద్యార్థి స్టేజ్ పై మాట్లాడి అందరినీ అబ్బురపరిచాడు. గురువారం హైస్కూల్లో నిర్వహించిన మెగా పి.టి.ఎం. 2.0 లో ముఖ్యఅతిథిగా హాజరైన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భవిష్యత్‌లో ఏం కావాలను కుంటున్నారనేది (తరువాయి 2వ పేజీలో)





2వ పేజీలో

## కన్నీళ్లు పెట్టిస్తున్న

# కర్కశత్వం.!

(మొదటి పేజీ తరువాయి)

## సహకారం అవసరం

మనసువిప్పి మాట్లాడాలని, వారి మనసులో ఉన్న భావాలను తెలుసుకోవాలని హితవు పలికారు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులపైన ఎంత బాధ్యత ఉందో.. తల్లిదండ్రులపై కూడా అంతే ఉందని పేర్కొన్నారు. మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగుల్లో భాగంగా చినగదిలి మండలం తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల శక్తి సామర్థ్యాలు, లక్ష్యాలు, ఇతర అంశాల గురించి తెలుసుకోవటం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు అర్థం చేసుకొని చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందించటమే ఈ పేరెంట్– టీచర్ మీటింగుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా విజయవంతంగా సాగిందని, ఆయన సూచనల మేరకు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఒక చోట చేర్చి పలు అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు.

### ప్రేమను చదువుగా మార్చాలి... ఉన్నత స్థానాలకు చేర్చాలి

"పిల్లలపై ఉన్న ప్రేమను తల్లిదండ్రులు చదువుగా మార్చాలి. వారిని సరైన మార్గంలో నడిపించాలి. అప్పుడే పిల్లలు మంచి వైపు పయనిస్తారు. తల్లిదండ్రులు ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలి. పిల్లలు బడి నుంచి వచ్చాక వారితో ప్రత్యేకంగా మాట్లాడాలి. వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలి. వారి సందేహాలను నివృత్తి చేయాలి. అప్పుడే వారు మంచిగా రాణిస్తారు. వారికి కష్టంగా ఉన్న సబ్జెక్టులపై ఇష్టం పెరిగేలా వ్యవహరించాలి. చెడుపై మరలకుండా జాగ్రత్త వహించాలి. ఒక జనరేషన్ మారితో ఆటోమేటిక్ గా తర్వాత తరం మారుతుంది. చదువే దేవుడు మనకిచ్చిన వరం. దాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లల్ని ఉత్తమ స్థానాలకు చేర్చాలి" అని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.

### అప్పటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది....

"తనిఖీలో భాగంగా గతంలో తోటగరువు పాఠశాలకు వచ్చాను. అప్పటికీ ఇప్పటికీ ఇక్కడ చాలా మార్పులు వచ్చాయి. చక్కని మైదానం, ప్రహరీ ఉంది. మంచి ఆహ్లాదకర వాతావరణం ఉంది. ఈ రోజు మీతో పాటు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే కూడా పిల్లలకు తాగునీటి ప్లాంట్ సమకూర్చటం సంతోదాయకం. అంతేకాదు ఇక్కడ నుంచి విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి వెళ్లారు. భవిష్యత్తులో మరింత మంది వెళ్లాలి. ఎక్కడ విన్నా తోటగరువు పాఠశాల పేరే వినబడాలి. పిల్లలు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలి. ఆవకాయ బాగుందని దాన్నే తింటూ.. అన్నాన్ని విడిచిపెట్టకూడదు. అదే విధంగా కేవలం చదువే చదువుతూ ఆటలను విస్మరించకూడదు. మీకు ఆకాశమే హద్దు. చక్కగా చదవండి. మంచి పొజిషన్ కు వెళ్లండి" అని కలెక్టర్ అన్నారు.

### ప్రయివేటు కంటే ప్రభుత్వ బడుల్లోనే మంచి వసతులు, నిపుణులు

ప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఉత్తమ స్థానాలకు చేరుకున్నారంటూ కలెక్టర్, ఇతర అధికారులను పిల్లలకు చూపించి మాట్లాడారు. తోటగరువు పాఠశాలలో తాగునీటికి సంబంధించి సమస్య ఉందని అధికారులు చెప్పారు.. వెంటనే స్పందించి నాకు తోచిన సాయం అందించాను అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మంత్రి లోకేశ్ మంచి ఉద్దేశంతో ఈ పేరెంట్ టీచర్స్ మీటింగులు పెట్టిస్తున్నారని, తద్వారా చిన్నారులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆసక్తి, ఇష్టం చూపించే ఏ పని చేసినా విజయం వరిస్తుందని, ఆ దిశగా అందరూ కలిసికట్టుగా పయనించాలని సూచించారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగిన నాడే మాలాంటి వాళ్లకు సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీసీ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం నవుతా.. చంద్రబాబులా మంచి పనులు చేస్తా..

విద్యార్థులను అడిగారు. చాలామంది విద్యార్థులు ఐఏఎస్.. ఐపీఎస్.. డాక్టర్.. అని రాయగా.. గోపీ అనే విద్యార్థి సీఎం అని రాయడం ఎమ్మెల్యే దృష్టిని ఆకర్షించింది. ఆ విద్యార్థిని స్టేజ్ పైకి పిలిచి ఎందుకు సీఎం అవ్వాలని అనుకుంటున్నావ్ అని ప్రశ్నించారు. సీఎంగా చంద్రబాబు రాష్ట్రానికి ఎంతో చేస్తున్నారని ఆ విద్యార్థి చెప్పారు. 4 సార్లు సీఎంగా చేసి.. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసిన చంద్రబాబు దేశంలో ఎంతోమందికి ఆదర్శమని.. అలాంటి దిగ్గజాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్న ఆ విద్యార్థి ఆలోచనను మెచ్చుకున్నారు. అయితే సర్పంచ్.. ఎంపీటీసీ.. జెడ్పీటీసీ.. ఎమ్మెల్యే.. ఎంపీ.. వంటి రాజకీయ పదవుల గురించి ఆకళింపు చేసుకోవాలని.. అన్నింటికి మించి చంద్రబాబులా ఉన్నత చదువులు ముందుగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సామాజిక సేవ చేయడమంటే ఇష్టమని.. అందుకే ఐఏఎస్ అవుదామని లక్ష్యంగా చేసుకున్నానని దీపిక వర్షిణి అనే పదో తరగతి విద్యార్థిని చెప్పింది. కుటుంబ పోషణకు, తనను చదివించడానికి ఎంతో కష్టపడుతున్న తండ్రి కోసం ఐపీఎస్ అవుతానని సత్యనారాయణ అనే విద్యార్థి చెప్పాడు. తన ఊరిలో సరైన వైద్య సౌకర్యం లేక అందరూ ఇబ్బంది పడుతున్నారని, పెద్దయ్యాక డాక్టర్ గా ఊరికి సేవ చేస్తానని భాగ్యశ్రీ అనే విద్యార్థి చెప్పింది.

### థాంక్యూ సీఎం సార్..

ఆరో తరగతి చదువుతున్న పరిమళ అనే విద్యార్థిని మాట్లాడుతూ ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇవ్వడం వల్ల తనతో పాటు తన తమ్ముడికి కలిపి రూ.26 వేలు పడ్డాయని.. విద్యా మిత్ర కింద నాణ్యమైన స్కూల్ బ్యాగ్, యూనిఫారం, షూస్, సాక్స్ అందాయని.. థాంక్యూ సీఎం సార్ అంటూ చెప్పిన మాటలు ఆకర్షించాయి.

# కన్నీళ్లు పెట్టిస్తున్న కర్కశత్వం..!!







(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

- తల్లీ గర్భంలోనే పసికందుల హత్యలు..!!
- చిన్నారుల జీవితాలను చిదిమేస్తున్న కసాయి తల్లులు
- మద్దిలపాలెంలో చెత్త బుట్టలో అప్పుడే పుట్టిన పసికందు లభ్యం
- ఇటీవల కాలంలో అనేక ఘటనలు
- సిగు తో తలదించుకుంటున్న సమాజం
- కార్పోరేట్ హాస్పిటల్ల నీచక నిర్వాకం

తొమ్మిది నెలలు మోసి జన్మనిచ్చిన ఆ తల్లికి.. కడుపు తీపి గుర్తుకు రాలేదేమో..! ముద్దు లొలికే ఆ పాపాయిని వదిలి వెళ్లేందుకు. ఆ చిట్టి ప్రాణాన్ని భూమ్మీదకు తీసుకు వచ్చేందుకు పడ్డ పురిటి నొప్పులు మరిచి పోయిందేమో..! పేగు బంధాన్ని వదిలి పెట్టేసింది ఆ తల్లి. కష్టమే వచ్చిందో, భారమని భావించిందో..! తెలియదు కానీ...అప్పుడే పుట్టిన పసికందును చెత్తకుప్పలో వదిలి వెళ్లారు. ఇది హృదయ విదారకర సంఘటన.మొన్న మారికావలస,ఎంవీపీ,గాజువాక కాలువ లో అప్పుడే పుట్టిన పసికందు దొరికిన సంఘటన మరువక ముందే నేడు ఎంవిపి పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పుడే పుట్టిన శిశువుని చెత్తబుట్టలో పడేశారు.మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వెనుక అప్పుడే పుట్టిన శిశువు చెత్తబుట్టలో ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలం చేరుకున్న పోలీసులు శిశువు బతికి ఉందని గమనించి ఉండడంతో వెంటనే కేజీహెచ్ హాస్పిటల్ కి తరలించారు.

### ఈ పని చేసింది కసాయి తల్లా ? లేదా హాస్పిటల్ యాజమాన్యమా?...

మద్దిలపాలెం ఆర్టీసీ డిపో వెనకాల చెత్త బుట్టలో అప్పుడే పుట్టిన శిశువును పడేసింది కన్న తల్లా ? లేదా ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యమా ? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కొన్ని ప్రైవేటు హాస్పిటల్ లో తరచు ఈ అర్ధరాత్రి పూట అబార్షన్ చేయడం, మృతి చెందిన శిశువులను అలాగే ప్రాణాలతో ఉన్న శిశువులను చెత్త బుట్టలలో పారేయడం తరచూ జరుగుతుండటం సర్వసాధారణం అయిపోయింది. ఈ క్రమంలోనే మద్దిలపాలెం వద్ద దొరికిన శిశువును కెసిహెచ్ కు తరలించిన పోలీసులు సిసి కెమెరా ఫుటేజీ ఆధారంగా ఎంపీపీ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### కన్నీళ్లు పెట్టిస్తున్న కర్కశత్వం..

ఎటువంటి అభం శుభం తెలియని పసికందులు కొందరు తల్లుల కర్కశత్వం వలన ప్రాణాలు విడిస్తున్నారు. ఆడపిల్ల పుట్టిందని లేదా అంద వికారంగా పుట్టిందని, అనారోగ్యంతో పుట్టిందని భావించి ఆ పసి కందులను వదిలించుకునేందుకు వారిని అలా రోడ్లపై చెత్త కుప్పల్లోనూ, చెత్త కుండీలలోనూ బ్రతికుండగానే పడేస్తున్న ఘటనలు జరుగుతున్నాయి. నేటి సమాజంలో కసాయి తల్లులు ఎక్కువైపోయారు. ఎటువంటి దయా దక్షిణ్యాలు లేకుండా తమ కడుపును పుట్టిన పిల్లల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారు.

### ప్రైవేట్ హాస్పిటల్స్ తీరుపై విమర్శలు..

మరోపక్క ప్రైవేట్ హాస్పిటల్స్ తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. సుమారుగా అబార్షన్ అంటే ప్రైవేట్ హాస్పిటల్లోనే చేయడం జరుగుతూ ఉంటుంది. ఆ సమయంలో పుట్టిన పిల్లలను వద్దనుకున్న తల్లిదండ్రులు హాస్పటల్ యాజమాన్యం సహకారంతో ఆ పిల్లలను బయట చెత్త కుప్పలలో పడేయడం జరుగుతుంది. ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రైవేట్ హాస్పిటల్స్ వ్యవహరిస్తున్న తీరు పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రైవేట్ హాస్పటల్స్ పై దృష్టి సారించి ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

# అందరి సహకారంతో పిల్లలకి మంచి భవిష్యత్: ఎమ్మెల్యే కళా



**చీపురుపల్లి జూలై 10 మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ, ప్రజాప్రతినిధుల సహకారంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇద్దామని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 2.0 సందర్భంగా పట్టణంలోలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళావెంకటరావు మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిభ గల విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయడం ద్వారా వారికి ఇంకెంతైతే ప్రోత్సాహం ఇవ్వగలం అనేదే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్న విద్యా రంగ మార్పులు గ్రామీణ పాఠశాలలకూ చేరాలనే మంచి సంకల్పంతో కృషి చేస్తున్నారన్నారు. పిల్లలకు యూనిఫాం, బ్యాగ్స్, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, షూస్ లాంటి అవసరమైన వస్తువులు మెరుగైన నాణ్యతతో సకాలంలో అందించడం తమ బాధ్యతని పౌష్టికాహారం, వసతులు కల్పించడంలో ప్రభుత్వం పాటిస్తున్న పట్టుదల అభినందనీయమన్నారు. పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు అందరూ కలిసి పిల్లల భవిష్యత్తు కోసం చక్కటి ప్రయత్నం చేస్తున్నారని, పాఠశాల చిన్నచిన్న అవసరాల్ని వెంటనే పరిష్కరించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనాలను వడ్డించి వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్డీయే నాయకులు వి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, రామచంద్రుడు, కమిటీ చైర్మన్ గవిడి సురేష్, ఎంఇఓ బూసి నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఆర్కె మోడల్ స్కూల్లో పేరెంట్స్, టీచర్స్ మెగా ఆత్మీయ సమావేశం



**పరవాడ, జూలై 10, మేజర్‌న్యూస్:** విద్యను మించిన ఆస్తి లేదు అని ఆర్కే మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక అన్నారు. గురువారం పెదముషిడివాడ లో గల ఆర్ కె మోడల్ ఇంగ్లీష్ స్కూల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశం లో ప్రిన్సిపాల్ మల్లిక మాట్లాడుతూ ఆడ, మగ అన్న తేడా లేకుండా పిల్లలను సమానంగా చూడాలని, వారి నడవడికపై తల్లిదండ్రులు నిత్యం శ్రద్ధ వహించాలని సూచించారు. తమ పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యతోపాటు, క్రమశిక్షణ కూడా నేర్పుతున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలి

**కశింకోట, జూలై 10, మేజర్‌న్యూస్:** ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని బి.డి.ఎమ్.డి ఇంగ్లీషు మీడియం స్కూల్ చైర్మన్ బి.వి.బాబూరావు కోరారు. మండలంలో జమ్మదులపాలెంలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కోరారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులుకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్



**పరవాడ, జూలై 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ లో భాగంగా గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ చదువుకునే విద్యార్థులతో ఎంపీపీ పైల వెంకటపద్మ లక్ష్మి శ్రీనివాస్, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు లు పాల్గొని అక్కడ ఉన్న విద్యార్థులతో మాట్లాడి, ఆ విద్యార్థుల ఆలోచనలు, ఆసక్తిని అడిగి తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, మీరు అనుకున్న విజయాలు దిశగా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్కా రామనాయుడు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, టిడిపి సాంస్కృతిక విభాగ అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, బిజెపి నాయకులు కుంద్రపు సోమునాయుడు, వ్యవసాయ అధికారి ఎం రమాదేవి, ముఖ్య నాయకులు పైల అప్పారావు, పైల హరీష్, పైల అప్పలనాయుడు, వెన్నెల సన్యాసిరావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాలు



**కశింకోట, జులై 10, మేజర్‌న్యూస్:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జూలై 7 నుండి 14 వరకు నిర్వహించబడే పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా మండలంలోని ఏఎస్‌పేట గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డా. బి. సౌజన్య, సహాయ సంచాలకులు అనకాపల్లి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డా. ఆల్ఫోన్సా జార్జ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, వెటర్నరీ డిస్పెన్సరి, నర్సింగబిల్లి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వివిధ పశుగ్రాస రకాలు మరియు వాటి సాగుపై అలాగే పశుగ్రాసం నిలువ చేసే పద్ధతి మీద అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఏఎస్‌పేట గ్రామానికి చెందిన ఒక రైతు భూమిలో 10 సెంట్లలో సూపర్ నేపియర్ నాట్లు నాటారు. ఇది ఇతర రైతులకు ప్రేరణగా నిలిచింది. ఈ కార్యక్రమం రైతుల్లో పశుగ్రాస సాగు మరియు పశు పోషణపై అవగాహన పెంచడంలో ముఖ్యపాత్ర పోషించింది.

## విద్యార్థులకు ఉత్తమ విద్య అందించాలి : డిప్యూటీ ఎండిఓ స్వామి



**రావికమతం, జూలై 10, మెజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి కోరారు. మండలంలో మేడివాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్య కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కోరారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులుకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో శాసనసభ్యులు సత్యనారాయణమూర్తి



**వి మాడుగుల, జులై 10, మేజర్‌న్యూస్:** వి. మాడుగుల మండలం కింతలి లో జిల్లా పరిషత్ హైస్కూల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ లో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పేరెంట్స్ విద్యా కమిటీ స్టూడెంట్స్ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కి ఘనంగా స్వాగతం పలికారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ప్రధానంగా తల్లిదండ్రులకు విద్యపై అవగాహన పెంపొందించు ట కు నిర్వహిస్తుందని పేర్కొన్నారు పిల్లలు చదువు పట్ల తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని సూచించారు అదేవిధంగా పిల్లలు పెద్ద పెద్ద చదువులు చదువుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ చేతిలో ఉందని పిల్లలకు సూచించారు పిల్లలను టీవీలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచి చదువుపై శ్రద్ధ ఉండేటట్టు గా ఇంటిదగ్గర పిల్లలను శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లలు పెద్ద పెద్ద చదువులు చదువుకొని తమ గ్రామాలకు మండలానికి స్కూలుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిల్లలు కు చెప్పారు అనంతరం ఐఐటీలో మంచి ర్యాంకు సంపాదించిన విద్యార్థికి ఎమ్మెల్యే సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపరెడ్డి వెంకట రాజారాం ఎంఈఓ దేవుడమ్మ స్కూల్ హెచ్ఎం ఎస్ ప్రభాకర్ ఎంపీటీసీ మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు మండల క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ ఎంపీటీసీ మై చర్ల సన్యాసి నాయుడు సర్పంచ్ భవాని మజ్జి బాబ్జి నందారపు సన్యాసిరావు. వడ్డీ రాజ్ నాయన సత్యనారాయణ కుమార్ యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సత్తిబాబు స్కూల్ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి

**రావికమతం, జులై 10, మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయితీ లకు ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర అభివృద్ధికి 9 లక్ష్యాలు చేరుకోవాలని ఎండిఓ కే. వెంకన్న బాబు, బెరవాడ పంచాయతీ కార్యదర్శి దాలి నాయుడు కోరారు వెలుగు కార్యాలయంలో మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు గురు వారం నిర్వహించిన గ్రామ పంచాయతీల పురోగతి వెర్షన్ 2.0 పై ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ప్రజలకు జీవనోపాధి, లింగ వివక్షత, పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం మెరుగు, తదితర లక్ష్యాలను 2030 నాటికల్లా సాధించాలని కోరారు. దీనికోసం ముందుగానే పంచాయతీ పాలకవర్గంతో ప్రతిపాదనలో తయారు చేసుకోవాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీపీ పైలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి రైతులు పాల్గొన్నారు.



## గర్భాం పంచాయతీలో డిపిఓ మార్నింగ్ విజిట్.!



- **ఐవిఆర్ఎస్ కాల్స్ అభిప్రాయ సేకరణలో డిపిఓ మల్లికార్జున రావు.!**
- **కస్తూరిబా పాఠశాల విద్యార్థులతో మాటా, మంతీ.!**

**మెరకముడిదాం జూలై 10 మేజర్ న్యూస్:** జిల్లా పంచాయతీ అధికారి డి వి మల్లికార్జునరావు గురువారం ఉదయం 6 గంటలకు మెరకముడిదాం మండలం గర్భాం మేజర్ పంచాయతీలో మార్నింగ్ విజిట్ చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. డిపిఓ వస్తారని తెలుసుకున్న గర్భాం ఈవో ఐ. విశ్వనాథం, సీనియర్ అసిస్టెంట్ చందక శ్రీనివాసరావు తో పాటు పంచాయతీ ఉద్యోగులందరూ ఉదయం 6 గంటలకే గ్రామానికి చేరుకున్నారు. డి పి ఓ వచ్చి రాగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో అమలుచేస్తున్న చెత్త ను గ్రీన్ అంబాసిడర్లు సేకరించి తరలించే విధానం పై దానిని పంచాయితీలు సక్రమంగా అమలు చేస్తున్నాయా! లేదా! అనే కోణంలో డిపిఓ గ్రామంలోని ప్రతి వీధి తిరిగి ప్రజల నుంచి సమస్యలు ను అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి సంపదను తయారు చేసే భాగంలో గ్రామాల్లో ప్రజలకు వస్తున్న ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అభిప్రాయ సేకరణ చేశారు. గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్తను గ్రీన్ అంబాసిడర్లు వేరు చేసి ఎస్ డబ్ల్యూ పిసిలుకు తరలించే విధానమును తెలుసుకునేందుకు ఎస్డబ్ల్యూపీసీ సందర్శించారు. గ్రామాల్లో ఉదయం 6 గంటలకు చెత్త సేకరణ చేస్తున్నారా ! లేదా! అన్న విషయంపై డిపిఓ మల్లికార్జున రావు గర్భాం 1 & 2 నరసయ్య పేట గ్రామ పంచాయతీలను సందర్శించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఐ.వి.ఆర్.ఎస కాల్స్ పైన కూడా ఆరాతీశారు. అనంతరం శానిటేషన్, మంచినీటి ట్యాంకులో క్లోనేషన్ క్లోరినేషన్ పై ఈవో ఇద్దెబోని. విశ్వనాథమును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా చెత్త నుండి సంపదను తయారు చేసే ఎస్ డబ్ల్యూ పిసిని సందర్శించారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా తీసుకున్న గర్భాం, బుధరాయవలస, గొట్టిపల్లి, రామాయవలస, మెరకముడిదాం, భీమవరం, ఉత్తరావల్లి, బిల్లలవలస, నరసయ్యపేట, రాచగుమడాం గ్రామ పంచాయతీల లో అమలు జరుగుతున్న ఐవీఆర్ఎస్ కాల్స్ పై మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీ రాముల నాయుడు డిపిఓ కు వివరించారు.

### కస్తూరి బా పాఠశాల విద్యార్థులతో డిపిఓ మాటా మంతీ

ఇదిలా ఉండగా డిపిఓ మరియు మండల ప్రత్యేక అధికారిగా ఉన్న మల్లికార్జున రావు మెరకముడిదాం కస్తూర్బా గాంధీ పాఠశాల లో జరిగే పేరెంట్స్ కమిటీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. పిల్లలతో పేరెంట్స్ కమిటీతో పలు విషయాలపై ముచ్చటించారు. మండల ప్రత్యేక అధికారిగా పాఠశాలలో సమస్యలు ఉంటే చెప్పాలని పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్య బేగం ను అడిగారు. పాఠశాల వాతావరణం పైనా, పిల్లల క్రమశిక్షణపైనా డి పి ఓ మల్లికార్జున రావు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె .భాస్కరరావు, ఎంఈఓ -1 చంద్రశేఖర్ ఎంఈఓ 2- ధర్మ శ్రీను, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీరాములు నాయుడు పాఠశాల ప్రిన్సిపల్ గౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.

## రామభద్రపురం పీఏసీయస్‌ను సందర్శించిన నాగార్జున

**రామభద్రపురం,, జూలై 10, మేజర్ న్యూస్:** పీఏసీయస్(కోపరేటివ్ బ్యాంకు)ను నాబార్డ్ - నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డీడీఎం నాగార్జున గురువారం సందర్శించారు. బ్యాంకు డెవలప్మెంట్ గురించి చైర్మన్(అధికార ప్రతినిధి) చొక్కాపురామారావు మరియు డైరెక్టర్లతో మాట్లాడారు. బ్యాంకుకు ఒక ట్రాన్స్పోర్ట్ వాహనం ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంకా బ్యాంకును డెవలప్ చేయమని బ్యాంకు డెవలప్మెంట్ కు కావలసిన నిధులు విడుదల చేస్తానని చెప్పారు. ఆయనతో పాటు బ్యాంకు ఏబిఎం శ్రీలత, సిఈఓ వాసుదేవరావు మరియు చైర్మన్ (అధికార ప్రతినిధి)చొక్కాపు రామారావు, బ్యాంకు డైరెక్టర్ సువ్వాడ బలరాం, రామభద్రపురం ఎంపీటీసీ(2) వసంతుల తిరుపతి రావు, రామభద్రపురం ఎంపీటీసి(3) బవిరెడ్డి చంద్ర, బొబ్బిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మజ్జి రాము, కోపరేటివ్ బ్యాంకు రిటైర్డ్ సీఈఓ చింతల ఆదినారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు వసంతుల వెంకటరావు, తెంటు ఉమ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..




## సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం అభివృద్ధికి బాటలు



**బాడంగి, జూలై 9, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన దిశను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రం సంక్షేమం అభివృద్ధికి నాంది పడిందని, ఇదే మార్గంలో గ్రామ స్థాయిలోను పౌరసేవల విస్తరణ గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి అని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు తెలిపారు. గురువారం వారు మండలంలోని గజరాయిని వలస గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజా ప్రతినిధులు టిడిపి పార్టీ అభిమానులు కార్యకర్తలుతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎడాది పాలనలో ప్రజలకోసం చేసిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, ఇంటింటికి అర్హులైన వారందరికీ మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, పింఛన్ల పెంపు, ఆగస్టు నెల నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, అదేవిధంగా రాష్ట్రంలో నా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వాటి యొక్కకరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, ఎల్ సత్యం పాల్గొన్నారు.

## మంచి అలవాట్లు ద్వారానే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు



**పూసపాటిరేగ, జూలై 10, మేజర్ న్యూస్:** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్, నీళ్లు మరల తెదేపా ఇన్చార్జ్ అయిన కర్రోతు బంగార్రాజు అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల ప్రధానాచార్యులు హనుమంతరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బంగారు రాజు మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో ముందుకు వెళ్లే మార్గం ఇదేనని, ఇటువంటి సమయంలో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో పేరుకుపోతున్న చెడు అలవాట్ల వల్ల ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుల దెబ్బతినే పరిస్థితి ఎంతోమందిని చూసిన విషయాన్ని ఈ సందర్భంగా బంగార్రాజు గుర్తు చేశారు. విద్యార్థుల నడవడిక, మంచి లక్షణాలు, విలువలతో కూడిన విద్యను సాధించడం ద్వారానే విద్యార్థుల భవిష్యత్తు బంగారు పాటకు దారితీస్తుందని ఈ సందర్భంగా బంగార్రాజు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు పలు ప్రతి భా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బంగార్రాజు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు తో పాటు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు నాగరాజు, గ్రామ పెద్దలు పీడీ ప్రసాద్, సన్యాసినాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వం విద్య




**పూసపాటిరేగ, జూలై 10, మేజర్ న్యూస్:** కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే సౌభాగ్య లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన పూసపాటి రాగా జడ్పీ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాలకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయునున్నట్లు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వివరించారు. బాధ్యత ఉపాధ్యాయులదే కాకుండా విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులపై కూడా ఉంటుందని, విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు విద్యార్థిని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకునే విధంగా వారిని తీర్చిదిద్దరమే తమ ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి స్పష్టం చేశారు. అంతకుముందు విద్యార్థిని విద్యార్థులు అలరించిన పలు నృత్యాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సంతోష్ కుమారి, సర్పంచ్ సీతారాం, ఎంపీటీసీ నాగరాజు, పెద్దలు పిడి ప్రసాద్, జగన్నాథరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీపీటీవో



**విజయనగరం టౌన్, జూలై 10 మేజర్ న్యూస్:** స్థానిక ఆర్టిసి డిపో పరిసర ప్రాంతాల ప్రయాణికుల కోసం శుక్రవారము డయల్ యువర్ డీపీటీవో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజయనగరం ఆర్టిసి డిపో జి.వరలక్ష్మి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారము సాయంత్రం 4:00 నుంచి 5:00 గంటల వరకు డైల్ యువర్ డీపీటీవో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. డిపో పరిధిలో గల ప్రయాణికులందరూ ఎటువంటి సమస్యలున్నా ఫోన్ ద్వారా తెలిపి నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు. సమస్యలపై ఫోన్ నంబర్ 9959225604 కు సంప్రదించాలన్నారు.

## ఖరీఫ్ పంటలకు ఇన్సూరెన్స్: ఎఓ శ్రావణి తేజ



**మెరకముడిదాం, జూలై 10, మేజర్ న్యూస్:** ప్రభుత్వము 2025 -26 ఏడాదికి అమలు చేస్తున్న ఖరీఫ్ పంటల భీమా సౌకర్యమును మండల రైతులందరూ వినియోగించుకోవాలని మండల ఏవో శ్రావణి తేజ ఒక ప్రకటనలో తెలియజేశారు. వరి, మొక్కజొన్న, నువ్వు, మరియు పత్తి పంటలకు గాను ఎకరాల చొప్పున ప్రీమియమును చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. వరి పంటకు ప్రతి ఎకరాకు200 రూపాయలు, మొక్కజొన్న పంటకు 165 రూపాయలు, నువ్వు పంటకు ఎకరాకు 65 రూపాయలు పత్తి పంటకు ఎకరాకు 1923 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కాగా వరి పంట ప్రీమియం చెల్లించుటకు ఆగస్టు 15వ తేదీ ఆఖరి తేదీ గాను, నువ్వు మొక్కజొన్న, మరియు పత్తి పంటలకు జూలై 15వ తేదీ గాను నిర్ణ యించడమైనందని తెలిపారు. మెరకముదం మండలంలోని రైతులందరూ ఈ సువర్ణ అవకాశమును వినియోగించుకోవాలని ఏవో శ్రావణి తేజ రైతులను కోరారు.




## మహిళా కళాశాల ఘనంగా

# మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0



**శ్రీకాకుళం, జూలై 10, మేజర్‌న్యూస్:** మహిళా కళాశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0లో శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా కళాశాలను సందర్శించినపుడు కళాశాలలో కొన్ని అవసరాలను గమనించి సి యస్ ఆర్ ఫండ్స్ గూర్చి కేంద్ర, రాష్ట్ర మంత్రులు దృష్టి లో పెట్టి జిల్లా కలెక్టర్ తో చర్చిస్తే సుమారు కోటి రూపాయల మంజూరు చేసి.. మూడు భవనాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. కళాశాలలో కేంద్ర మంత్రి చొరవతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యను అభివృద్ధి చేయుటకు తల్లిదండ్రులు, టీచర్లు కలిపి పేదరికం లేని సమాజం నిర్మాణం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కంకణం కట్టుకున్నారన్నారు. తల్లి దండ్రులు,టీచర్లు మధ్య వికసిత్ ఆంధ్రప్రదేశ్ లో విద్యా ప్రమాణాలు మార్పు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిల్లలు సామర్థ్యం ప్రతీ విద్యార్థి షైనింగ్ స్టార్ గా మారాలన్నారు. రాష్ట్రం మొత్తం మీద 2 కోట్ల మందితో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులు మంచి అలవాట్లు అలవరచు కోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. షైనింగ్ స్టార్స్ ను గుర్తించి వారికి ప్రోత్సాహాలు అందించినట్లు వివరించారు. పండగ వాతావరణంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు తల్లి విజయమ్మ ఈ మహిళా కళాశాలలోనే చదువుకున్నట్లు గుర్తు చేశారు. తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, ప్రాక్టికల్ రికార్డు బుక్స్, బ్యాగ్స్ పంపిణీ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం, మనబడి – మన భవిష్యత్, బాలిక రక్ష, అబ్దుల్ కలాం ప్రతిభా అవార్డ్స్, ఎంసెట్/నీట్/జెఈఈ మెయిన్స్, అడ్వాన్స్ స్టడీ మెటీరియల్ సరఫరా, సంకల్ప్ 2025 ఇంప్లిమెంటేషన్, పిఎం శ్రీ కాలేజి మెంటెనెన్స్ ఫండ్ రిలీజ్ టాయిలెట్ మెంటెనెన్స్ మెటీరియల్ సరఫరా, హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ పంపిణీ విద్యార్థులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మహిళా కళాశాలలో 681 మంది ఇంటర్ మొదటి సంవత్సరం, 625 మంది రెండవ సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు. కళాశాలకు మూడు పోస్టులను ఇటీవల ప్రభుత్వం మంజూరు చేయగా ఇందులో ఫిజిక్స్, కెమిస్ట్రీ, లైబ్రరీ సైన్స్ టీచర్లు విధుల్లో చేరినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్స్ జాయింట్ కలెక్టర్,ఆర్డీవో, డీఈవో వంశధార ప్రాజెక్టు చైర్మన్ తల్లిదండ్రులు పిల్లలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు

### : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 10, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పేరెంట్స్ – టీచర్స్ మీటింగ్ లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యారంగానికి స్వర్ణయుగం మొదలైందని స్పష్టం చేశారు .చదువు మన బిడ్డల భవిష్యత్తును వెలుగుపరచే దీపంలా మారాలనే లక్ష్యంతో చంద్రబాబు తీసుకుంటున్న స్వర్ణాంధ్ర విజన్ 2047 పథకం ఎంతో దిశానిర్దేశకంగా ఉంది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధి, ప్రతిభ, యువతపై ఉన్న నమ్మకం రాష్ట్రం మొత్తం గర్వపడే విధంగా పనిచేస్తున్నాయి. ఆయన ప్రోత్సాహంతో పాఠశాలలకు ఆధునిక సదుపాయాలు, డిజిటల్ తరగతులు, మోడల్ ల్యాబ్‌లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని,నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, నారా లోకేష్ యువశక్తి కలిసినప్పుడు విద్యారంగం ఎంతటి విప్లవాత్మక మార్పులు సాధిస్తుందో మనం ఇప్పుడు చూస్తున్నాం" అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , మండల నాయకులు, కార్యకర్తలు, తహశీల్దార్, ఎంపీడీవో, ప్రిన్సిపాల్ ,లెక్చరర్స్, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞానజ్యోతిలో మెగా పిటిఎమ్



**నరసన్నపేట, జూలై 10, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి మెగా పేరెంట్స్ మీటింగ్ 2.0 కార్యక్రమానికి పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు ఇతర అతిధులు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరై ఈ కార్యక్రమంలో నిర్వహించి నటువంటి పలు అంశాలతో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల మధ్య ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి 1.30 వరకు పలు సాంస్కృత కార్యక్రమాలతో సందడిగా నిర్వహించారు. విద్యాభివృద్ధిలో శ్రీ జ్ఞాన జ్యోతి విద్యా సంస్థ చక్కనైన ప్రతిభతో ముందుకు సాగుతుందని, విద్యార్థుల భవితవ్యాన్ని తీర్చిదిద్దుతుందని పలువురు తల్లిదండ్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కరరావు ,బోర రామారావు , తర్ర సత్యనారాయణ ,పాగోటి లక్ష్మీ మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాభివృద్ధికి నిరంతర కృషి



**జలుమూరు, జూలై 10, మేజర్‌న్యూస్:** మండలంలోని జలుమూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల పేరెంట్స్ మీటింగ్ (ఆత్మీయ సమావేశానికి) 2.0 సందర్భముగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రత్యేక ఆహ్వానితులుగా గురువారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యఅభివృద్ధి కోసం నిరంతరము కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె. రామారావు, ఎంపీడీవో అప్పలనాయుడు, లింగాల వలస సర్పంచ్ దుంగ స్వామి బాబు,మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఎస్, ప్రసాదరావు, పాఠశాల ఉపాధ్యాయులు మాధవరావు, మెండ రామారావు, ఇప్పిలి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**గార, జూలై 10, మేజర్‌న్యూస్:** జిల్లాను దేశానికే, ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వలసల జిల్లాగా పేరుపడ్డ శ్రీకాకుళం నుంచి ఇకపై ఎవరూ బయటకు వెళ్లకుండా ఇక్కడే పని చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం గార జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "శ్రీకాకుళం జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పెట్టుబడిదారులు ఆనందంగా ముందుకు రావాలంటే మన దగ్గర నైపుణ్యం ఉన్న మానవ వనరులు అవసరం. పెద్ద అవకాశాలను దక్కించుకోవాలంటే ఉన్నత చదువులు అవసరం" అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. "మా నాన్న, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు , ఇదే పాఠశాలలో చదువుకున్నారు. నేను ఇక్కడికి రావడానికి ఇదే ప్రధాన కారణం" అని రామ్మోహన్ నాయుడు భావోద్వేగంగా చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్ని రకాల కృషి చేస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని, సౌర వ్యవస్థ, ప్రయోగశాలలు, ఆట స్థలాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే కీలకం. అలాంటి రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మంత్రిలోకేష్ చాలా ప్రతిష్టాత్మకంగా భావించి విద్యాశాఖ మంత్రి పదవిని తీసుకున్నారు. పిల్లలు బాగుంటే దేశం బాగుంటుంది. వారే భవిష్యత్తుకు పెట్టుబడి. గత పాలకులు మాత్రం పాఠశాల గోడలపై, పిల్లల పుస్తకాలపై, బ్యాగులపై తమ ఫోటోలు ముద్రించుకొని ఆదర్శాలను తుంగలో తొక్కారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గురుపౌర్ణమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మెగా పేరెంట్ టీచర్ డే ముఖ్య లక్ష్యం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే అన్నారు. పిల్లలకి తల్లిదండ్రులు ఇచ్చే అతిపెద్ద ఆస్తి చదువే. మంచి చదువు కంటే పెద్ద ఆస్తి మరేమీ లేదు. ఆర్థిక పరిస్థితి చదువుకు అడ్డంకి కాదు. %ూ%4 మార్గదర్శి లాంటి ఎన్నో స్కీములు ఉన్నాయి. ప్రభుత్వం చదువుకు ప్రోత్సాహం ఇస్తోంది. మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం ఇస్తున్నాం. చదువు కోసం పుస్తకాలు, బూట్లు ఇస్తున్నాం" అని కలెక్టర్ వివరించారు. తల్లిదండ్రులు పాఠశాల సమావేశాలకు హాజరు కావాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ తన స్వంత అనుభవంతో వివరించారు. "నాకు మూడున్నర ఏళ్ళ పాప ఉంది. ఇంట్లో మాటలు వినదు. తినదు. పేరెంట్ టీచర్ మీటింగ్‌కు వెళ్తే, అక్కడ అన్ని రకాలు తింటుందని, చాలా బాగా చదువుతుందని చెప్పారు. నేను స్కూలుకు పేరెంట్ టీచర్ మీటింగ్ కోసం వెళ్ళడం ద్వారానే తెలుసుకోగలిగాను. ప్రతి తల్లిదండ్రి అలాగే ఇలాంటి సమావేశాలకు హాజరు కావాలి." అని ఆయన కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చిన్నప్పటినుంచే తర్ఫీదు ఇవ్వాలని, సెల్ ఫోన్‌లో పిల్లలు ఏం చేస్తున్నారో చూడగలగాలని, ఫోన్‌కు దూరంగా ఉంచి బయట ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని సూచించారు. **2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం:** స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. 2047 వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మెరుగైన సమాజం కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల పాత్ర కీలకమని, వీరి ముగ్గురి మధ్య సమన్వయం కోసమే ఈ మెగా పేరెంట్ టీచర్ డే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. పిల్లల భవిష్యత్తు ఆశయాలను గుర్తించి వాటిని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, షైనింగ్ స్టార్ లాంటి పురస్కారాలు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రపంచానికి అవసరమైన మానవ వనరులను అందించేందుకు ఇప్పటినుంచే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రభుత్వం ప్రైవేటు అని కాకుండా రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల మందిని ఇందులో భాగస్వామ్యం చేశామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పదవ తరగతి తరగతి గదిలో విద్యార్థులు, తల్లిదండ్రులను సంప్రదించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు వస్తూ వారి బాగోగులను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని తెలియజేశారు. కేంద్ర మంత్రి పాఠశాల 10వ తరగతి విద్యార్థి గోపీచంద్, వారి తల్లి హైమావతి, ఉపాధ్యాయుడు తాళ్ల గిరిరాజుతో కలిసి ముచ్చటించారు. గోపీచంద్ అందజేసిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్‌ను పరిశీలిస్తూ అందులోని వివరాలు కోసం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి నేషనల్ మెరిట్ అండ్ మీన్స్ స్కాలర్‌షిప్ కింద రూ. 12,000 వచ్చినట్లు తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్య లీప్ యాప్‌లో విద్యార్థి, ఉపాధ్యాయునికి సంబంధించిన అన్ని వివరములు తెలుసుకోవచ్చని తెలియజేశారు. కేంద్ర మంత్రి లీప్ యాప్‌ను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మావతి పాఠశాల ప్రగతిని వివరించారు. పాఠశాలలో 340 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిలో 168 మంది బాలురు, 172 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. రాధాకృష్ణ మిషన్ ద్వారా విద్యార్థులందరికీ పుస్తకాలు అందించినట్లు చెప్పారు. స్వర్గీయ ఎర్రన్న నాయుడు ఇదే పాఠశాలలో చదువుకున్నారని గుర్తు చేశారు. గేదెల ప్రేమిక షైనింగ్ స్టార్‌గా ఎంపికై రూ. 20,000 పారితోషికాన్ని అందుకున్నట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 15,000 అందుకున్నట్లు తెలియజేశారు.

# విద్యా వ్యవస్థలోనే ఇదొక విప్లవాత్మకమైన మార్పు



**విశాఖపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో ప్రఖ్యాతి గాంచిన కె డి పి ఎం హైస్కూల్లో తల్లి దండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలోనే ఇదొక విప్లవాత్మకమైన మార్పు అని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అనేది ఎక్కువగా ప్రైవేట్ స్కూల్స్ లో చూస్తూ ఉంటాం అన్నారు. అలాంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి నారా లోకేష్ గారు విద్యాశాఖ మంత్రిగా విద్యాశాఖలో పెను మార్పులు తీసుకురావడం జరిగిందని, ప్రైవేట్ స్కూల్స్ కి ధీటుగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మారాయి. విద్యా బోధనపై ఉపాధ్యాయులు, పేరెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులతో సెల్ఫీలు దిగారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పడటంతో తల్లిదండ్రులు చాలా ఆనందంగా ఉన్నారు. ఇలాంటి మంచి పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ సుమతి భాయి, జోన్ -1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చిన్నిపిల్లి నరేంద్ర రెడ్డి, వాసు, ఈశ్వర్ రావు కూటమి నేతలు పాల్గొన్నారు.

## గిరి ప్రదక్షిణలో సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**సింహాచలం, విశాఖపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** గిరి ప్రదక్షణ విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికారులు సిబ్బంది సహకరించిన పాత్రికేయులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన. ఈవో వేంద్ర త్రినాధరావు: భక్తులే భగవంతునికి ప్రతినిధులు అలాంటి భక్తులకు స్వామివారి 32 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షణ రోజున ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా సౌకర్యవంతమైన గిరి ప్రదక్షిణ కు గాను ప్రాధాన్యత అంశముగా తీసుకోవడం జరిగింది. అందులో భాగంగాఎక్కడ ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి విషయాన్నీ క్షుణ్ణంగా పరిశీలించి.ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సి పి శంకబ్రత బాగ్చీ ,దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్. జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ డి ఎం, హెచ్ ఓ జగదీశ్వర్ రావు ఏడీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి,, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, గిరి ప్రదక్షణ విజయవంతం కావడంలో ఎంతగానో సహకరించినందుకు వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర .త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. సహకరించిన మీడియా వారికి ముఖ్యముగా భక్తులు గిరి ప్రదక్షణ చేయుటకు అవసరమైన ప్రణాళికలు ముందుగా తయారు చేసుకొని అధికారుల అనుమతులు తీసుకోని జిల్లాలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమన్వయ సమావేశంలో తెలిపిన అంశాలను పరిగణలోకి తీసుకుంటూ వివిధ శాఖలను సమన్వయంతో ఏర్పాట్లు చేసుకున్న ఇంజనీరింగ్ అధికారులు వైదిక మరియు సేర్వులర్ సిబ్బంది వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సేవా వాలంటరీలు సంపూర్ణ సహకారంతో ఒక టీం గా వర్క్ చేయడం ద్వారా ఈ గిరి ప్రదక్షిణ సుమారు ఎనిమిది లక్షలకు పైగా భక్తులు విజయవంతంగా స్వామివారి గిరి ప్రదక్షణ చేయుటకు సహకరించిన పోలీస్ డిపార్ట్మెంట్ వారికి. వివిధ శాఖల అధికారులుకు ఆలయ సిబ్బంది డిప్యూటేషన్ సిబ్బందికి . సూచనలు సలహాలు ఇచ్చి సహకరించిన మీడియా మిత్రులకు పేరుపేరునా ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## స్వామివారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**విశాఖపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** గురువారం స్వామివారిని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ దంపతులు దర్శించు కున్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి అధికారి వేంద్ర త్రినాధరావు ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు వేద పండితులు నాదస్వర వేద మంత్రాలతో స్వాగతం పలికి ముందుగా స్వామివారి కప్పస్తంభం ఆలింగనం బేడా మండపం ప్రదక్షణ స్వామివారి దర్శనం అనంతరము అమ్మ వారి వద్ద ప్రత్యేక పూజ తదుపరి నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వ చనము ఇచ్చి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఆలయ కార్య నిర్వ హణ అధికారి త్రినాధరావు స్వామివారి పటము ప్రసాదాలను బహుకరించారు.

## పేరెంట్స్ టీచర్ మీట్‌లో కార్పొరేటర్ సునీత



**ఆరిలోవ, జూలై 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,13వ వార్డు శ్రీ కృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, రామకృష్ణాపురం, ఆరిలోవ కాలనీ లో గల ఎంపీపీ స్కూల్ లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో స్థానిక వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లో చేరుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు నిర్వహించారు. స్కూల్ పిల్లల భవిష్యత్తు బాగు కోసం తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ స్కూల్ కిట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం వంటి పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ప్రతి పిల్లవాడు చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్తు సంపాదించుకోవచ్చు అని విద్యార్థులకు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ముత్యాల నాయుడు, దేవుడు బాబు, టీచర్లు, తల్లిదండ్రులు స్థానిక తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీనివాస్, మాసాబత్తుల శ్రీనివాసరావు, ఎస్ ఆర్ వి వి ప్రసాద్, గుంజ శ్రీను, రమణమూర్తి, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలకు మంచి పేరు తేవాలి

### - టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి



**విశాఖపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 33 వ వార్డులో విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ ఆదేశాల ప్రకారం బంగారు మెట్ట, అల్లిపురం న్యూ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యాసిస్తున్న సుమారు 100 మంది విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్స్,రబ్బర్లు,షాప్నర్లు,స్కేళ్లు,బిస్కెట్ ప్యాకెట్లు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్ర మెడికల్ కాలేజ్ జూనియర్ అసిస్టెంట్ రిటైర్డ్ కొండ శంకర్రావు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరియు అతని తల్లి పేరు మీద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విల్లూరి చక్రవర్తి దంపతులను అభినందించారు. మరొక ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశాఖ టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు, ట్రస్ట్ చైర్మన్ విల్లూరి డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ నేటి బాలురే రేపటి పౌరులని, తాను కూడా ప్రేమ సమాజం స్కూల్లో చదువుకొని న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ఎదిగానన్నారు. ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపురం న్యూ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఏ కనకరాజు ఉపాధ్యాయులు, వి వినోద్, స్కూల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - సీఎస్‌తో వీసీ అనంతరం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని చోట్లా ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పెరసప్షన్, రిలయెన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చువల్ గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాకు సంబంధించిన అంశాలను వివరించారు. వీసీ అనంతరం అధికారులతో మాట్లాడుతూ వివిధ అంశాలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. అన్ని వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుద్ధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని సూచించారు. దోమల నివారణలో భాగంగా వీధులు, ప్రధాన ప్రాంతాలు, వసతి గృహాలు, అపార్ట్మెంట్ల వద్ద క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని చెప్పారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు చేపట్టాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది వసతి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతు శాఖ ఏడీ కవిత, జిల్లా మలేరియా నివారణ అధికారిణి తులసి, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిప్రదక్షిణకు బందోబస్తు వైఫల్యం

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఎంతో ప్రతిష్టాత్మకంగా సింహాచలంలో నిర్వహించిన గిరిప్రదక్షిణ అధికారుల నిర్వాకం వలన అపకీర్తిని మూటగట్టుకుంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు చాలా అసౌకర్యానికి గురయ్యారు. అటు జిల్లా యంత్రాంగం కానీ అలాగే ఆలయ ఈవో కానీ పోలీసులు కానీ సరైన చర్యలు చేపట్టకపోవడం వల్ల గిరిప్రదక్షిణకు వచ్చిన లక్షల మంది భక్తులు పలు అవస్థలు పడ్డారు. గత ఏడాది విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమం,ఈ ఏడాది మాత్రం అట్టర్ ప్లాప్ గా నిలిచింది. విమర్శల పాలయ్యింది. విశాఖ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి భారీగా భక్తులు రావడం జరిగింది. సుమారు మూడు లక్షల పైగా భక్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. ఇంత సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసి దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో గిరిప్రదక్షిణకొచ్చిన చాలా మంది భక్తులు మార్గం మధ్య నుంచే తిరిగి వెళ్ళినట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నాము, అన్ని ఏర్పాట్లు చేసాము అని చెప్పుకోవడం అయితే జరుగుతుంది. కానీ వాస్తవ పరిస్థితులను చూస్తే అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు అర కొరగానే ఉన్నాయని తెలుస్తుంది. దీంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్న చాలా మంది భక్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న చందనోత్సవంలో ట్రాఫిక్ విషయంలో పోలీసులు ఫెల్యూర్ అయ్యారని అపకీర్తిని మూటగట్టుకున్నారు. నేడు గిరి ప్రదక్షణలో ట్రాఫిక్ ప్లాన్ అట్టర్ ప్లాప్ కావడం పట్ల భక్తులు మండిపడుతున్నారు. నేరుగా సీపీ పని చేసినట్లు కొందరు అధికారులు పని చేయలేదనే విమర్శలు వచ్చాయి. సరైన సౌకర్యాలు లేక,అడుగడుగునా ఉక్కిరిబిక్కిరితో భక్తులు ఇబ్బందులు పడినట్లు తెలుస్తుంది. లక్షలాదిగా భక్తులు రావడంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు వచ్చి పడ్డాయి. ఈట్రాఫిక్ లో అనేక అంబులెన్సులు చిక్కుకున్నాయి. అత్యవసర సేవల్లో పలువురు అవస్థలు పడ్డారు. అంబులెన్సులు గంటల తరబడి ట్రాఫిక్ లో నిలిచిపోవడంతో ఆంబులెన్స్ లో లో ఉన్న రోగుల పరిస్థితి దయనీయంగా మారింది. బుధవారం రాత్రి 8 నుండి గురువారం తెల్లవారుజామున వరకు కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో అటు వాహనదారులు కూడా పలు అవస్థలు పడ్డారు. వెంకోజిపాలెం నుండి కుమారి కళ్యాణ మండపం వరకు రోడ్లు మూసేసి ఇష్టం వచ్చినట్లు వ్యాపారాలు చేయడంతో కూడా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. బుధవారం రాత్రి గిరి ప్రదక్షిణ సందర్భంగా రాత్రి సమయంలో అటు పోలీసులు గాని అలాగే రెవెన్యూ అదేవిధంగా జీవీఎంసీ యంత్రాంగం ఎక్కడ జాడ లేకపోవడం విచారకరం. ప్రణాళిక బద్ధంగా గిరిప్రదక్షిణకు తగిన ఏర్పాట్లు చేసామని ఒక పక్క అధికారులు చెబుతున్నప్పటికీ సరైన సౌకర్యాలు కల్పించలేదని ఇబ్బందులు పడుతూనే కొంతమంది భక్తులు వెను తిరగడం జరిగింది. గిరి ప్రదక్షిణకు రూట్ మ్యాప్ సరిగ్గా అమలు చేయక పోవడంతో మరిన్ని సమస్యలకు కారణమైంది. సింహాచలంలో గిరి ప్రదక్షిణ ప్రమాదకర స్థాయిలో సాగిందనే విమర్శలు కూడా వచ్చాయి. గిరిప్రదర్శణకు లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో ప్రతి చోట భారీ రద్దీ నెలకొంది.






బుధవారం ఉదయం నుంచే తరలివచ్చిన భక్త జనంతో అప్పన్న స్వామి తొలి పావంచా వద్ద భారీగా జనం పోగయ్యారు. భక్తులు లక్షలాదిగా తరలిరావడంతో రద్దీని నియంత్రించడానికి పోలీసులు చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. పోలీసుల తీరుపై కూడా భక్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిజానికి గిరిప్రదర్శణకు పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసినప్పటికీ అధికారులు, పోలీసులు సరైన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వినవస్తున్నాయి. పెద్ద ఎత్తున పోలీసులను మోహరించినప్పటికీ ముందస్తు ప్లానింగ్ లేకపోవడంతో రద్దీ నియంత్రణ విషయంలో పోలీసు సిబ్బంది అవస్థలు ఎదుర్కొన్నారు. భక్తుల నియంత్రణ సాధ్యం కాకపోవడంతో తొలి పావంచా వద్ద భక్తులు ఎదురెదురుగా రావడంతో తోపులాటలు చోటుచేసుకున్నాయి.


సింహగిరి ఘాట్ రోడ్డు వద్ద పెద్ద ఎత్తున భక్తులు చేరుకోవడంతో పాటు బస్సులలో దిగిన భక్తులు తొలి పావంచా వెనుక ప్రాంతంలో ఉన్న ఇరుకైన సందు నుంచి ప్రమాదకరంగా రాకపోకలు సాగించారు. తొలి పావంచా వద్ద రద్దీని దృష్టిలో పెట్టుకొని పోలీసులు కూడా సరైన భద్రత ఏర్పాట్లు చేసి ఉంటే బాగుండేదని పలువురు అంటున్నారు. అడుగడుగునా పోలీసుల వైఫల్యం కనిపించింది అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వెస్ట్ జోన్ ట్రాఫిక్ అధికారుల పనితీరు అట్టర్ ప్లాప్ గా చెప్పాలి. వేపగుంట కూడలిలో వాహనాల రద్దీ నెలకొంది.

ట్రాఫిక్ నియంత్రణను అధికారులు పట్టించుకోపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గంటల తరబడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఎటువెళ్లాలో తెలియక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వేపగుంట నుంచి నాయుడుతోట, చీములపల్లితో పాటు పెందుర్తి రోడ్డులో కృష్ణరాయపురం వరకు వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

అదేవిధంగా నగరంలోని కొన్ని చోట్ల కూడా భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడి వాహనదారులను అవస్థలపాలు చేసింది. ట్రాఫిక్ ఆంక్షలు అలాగే వాహనాల మళ్లింపు విషయంలో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అటు ట్రాఫిక్ ఆంక్షలు వలన అయోమయానికి గురయ్యారు. ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు ధ్వజమెత్తారు. ఈ ఫెల్యూర్ పై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కి నిఘా వర్గాలు నివేదికలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇంత ఘోరంగా వైఫల్యం చెందిన గిరి ప్రదక్షణ.. నేతలు,అధికారులు మాత్రం గొప్ప గా విజయవంతం చేసామనని గొప్పలు చెప్పడం మొదలుపెట్టేశారు!!

## గీతంలో మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల ప్రారంభం


**విశాఖపట్నం జూలై 10, మేజర్ న్యూస్:** భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టులో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన అధునాతన మెటల్ కాస్టింగ్ ప్రయోగశాలను గురువారం తేది:10-07-2025న ఆటోమోటీవ్ కాంపోనెంట్ మ్యానుఫ్యాక్చర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియ (ఎసిఎమ్ఎ) ప్రాంతీయ అధిపతి మరియు డైరక్టర్ క్రిశ్ శరవణన్ ముఖ్యఅతిధిగా హజరై గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ సాంకేతిక రంగం ఎదుగుతున్న దశలో విద్యార్థులు, పరిశోధకులు మరియు కంపెనీలు ఈ టెక్నాలజిలో నూతన ఆవిష్కరణలకు దారితీయాలని సూచించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్,కోర్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ డీన్ మరియు అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు, గీతం ఆర్అండ్‌డి విభాగం సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ గణపతి, మెకానికల్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, సీనియర్ ప్రొఫెసర్‌లు ఎమ్.ఆర్.ఎస్.సత్యనారాయణ, బి.ఎస్.మూర్తి తదితరులు పాల్గొన్నారు. (ఎసిఎమ్ఎ)




ప్రాంతీయ అధికారి క్రిశ్ శరవణన్ మాట్లాడుతూ ఆటోమోటివ్ రంగంలో ప్రపంచంలో భారత దేశం నాలుగవ స్థానంలో ఉందని, గడిచిన దశాబ్దిలో ఎగుమతులు శాతం గణనీయంగా పెరిగిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం పెద్దఎత్తున ఉపయోగించడంతో యువతకు అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా విద్యుత్తు వాహనాలు, అటానమస్ వాహనాలు, బ్యాటరీ మేనేజ్‌మెంట్, కొలాబరేటివ్, రోబోట్స్, వెహికిల్ డైనమిక్స్ ఇంజనీరింగ్ వంటి నైపుణ్యాలకు యువత సిద్ధం కావాలని సూచించారు. దేశంలోని 200 కు పైగా సాంకేతిక విద్యా సంస్థలతో ఎసిఎమ్ఎ అనుబంధం కలిగి ఉందని ఇంజనీరింగ్ విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గీతం విశ్వవిద్యాలయంతో త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు.

గీతం అల్యూమినియం రీసైకిలింగ్ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ ఎ.కె.ప్రసాదరావు మాట్లాడుతూ అల్యూమినియం వాడకం ఆటోమొబైల్ మరియు వైమానిక రంగంలో ఎక్కువగా ఉంటుందని గీతంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టుద్వారా అల్యూమినియం వ్యర్థాల నుంచి పారిశ్రామిక ఉత్పత్తులను తయారు చేయాలన్నది తమ లక్ష్యం అన్నారు. దేశంలో ఈ తరహ ప్రాజెక్టు ఇదే ప్రథమం అని దీనికి పలు పరిశ్రమల సహితం సహకారం అందిస్తున్నాయన్నారు. ఆటోమొబైల్ రంగంలో విడిభాగాల తయారీ, పరిశోధనలకు గీతంలో ఏర్పాటు చేసిన అధునాతన మెటల్ కాస్టింగ్ ప్రయోగశాల ఉపయోగపడుతుందన్నారు.

## నేడు అనకాపల్లి పరిసర ప్రాంతాలలో
# తాగునీటికి అంతరాయం



**విశాఖపట్నం జూలై 10, మేజర్ న్యూస్:** తుంపాల పంపు హౌస్ నుంచి అనకాపల్లి వివిధ ప్రాంతాలలో వున్న 6 రిజర్వాయర్ లకు మంచి నీరు అంధించే పంపింగ్ మెయిన్ లైన్ 600 ఎమ్.ఎమ్ సైజ్ గల పి.యస్.సి పైప్ లైన్ లీకేజీ కారణంగా వాటి మరమ్మతుల చేయు నిమిత్తం జూలై 11 శుక్రవారం అనకాపల్లి పరిధిలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వహక ఇంజనీరు ఎస్.శేఖర్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జోన్-7 అనకాపల్లి పరిధిలో తుంపాల పంపు హౌస్ నుంచి అనకాపల్లి వివిధ ప్రాంతాలకు లకు తేది 11.07.2025 (శుక్రవారం) న నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కార్యనిర్వహక ఇంజనీరు తెలిపారు. కావున అనకాపల్లి జోన్ పరిసరా ప్రాంత ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి. వారికి జోన్-7, అనకాపల్లి ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచూ, అత్యవసరం అయిన ప్రదేశములలో నీటి ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటిసరఫరా చేయబడుతుందని కార్యనిర్వహక ఇంజనీరు తెలియజేశారు.

## చదువు కష్టంగా కాకుండా..ఇష్టంగా చదవాలి

### మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి





**మక్కువ, జూలై 10(మేజర్ న్యూస్):** విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా.. ఇష్టంగా చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని గిరిజన , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చూపించారు. గురువారం నాడు మక్కువ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో కృషి పట్టుదల కృతనిత్యంతో చదువును ఇష్టంగా చదవాలి తప్పా.! కష్టంగా చదవరాదని ఆమె విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి , ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో రాణించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునందుకు గర్వంగా భావించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు భాగస్వామ్యంత కావాలని కోరారు . ఆడ మగ తేడా లేకుండా పిల్లల అందర్నీ తల్లిదండ్రులు సమాన భావంతో చూడాలని సూచించారు. బాల్య వివాహాలు చేరదని తెలిపారు. విద్యార్థులు సెల్ ఫోన్లు ను విజ్ఞానం పెంపొందించుకోవడానికి వినియోగించుకోవాలి తప్పా.! వినోదానికి ఉపయోగించి జీవితాలు నాశనం చేసుకోరాదని ఆమె అన్నారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు దృష్టి సారించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. పిల్లలను ఎదుటివారితో పోల్చుకొని కించపరిచే విధంగా తల్లిదండ్రులు మాట్లాడరాదని హితువు పలికారు. వారిని చదువులో రాణించే విధంగా మరింత ప్రార్థించాలని సూచించారు. విద్యా ప్రమాణాల విద్య ప్రమాణాలను పెంచేందుకు, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపాలని హామీ ఈ సందర్భంగా కోరారు. తను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న జూనియర్ కళాశాల మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమానికి రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని విద్యార్థుల ముందు పంచుకున్నారు. మంత్రి సంధ్యారాణి మాట్లాడుతున్న సమయంలో విద్యార్థులు కేరింతలతో ఆమె ప్రసంగాన్ని ఆలకించారు. అనంతరం జూనియర్ కళాశాల ఆవరణలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు తో మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి , డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె రామచంద్రరావు, కళాశాల ప్రిన్సిపాల్ మంజులావీణా , తహసిల్దార్ భరత్ కుమార్ , డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ , మక్కువ జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రోజా రాణి తదితరులు పాల్గొన్నారు. గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమం మండలంలో గల అన్ని పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర జన్మదిన వేడుకలు





**పార్వతీపురం, జూలై 10, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర జన్మదిన వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది అభిమానులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం రాయల్ కన్వెన్షన్ లో జరిగిన వేడుకల్లో బొబ్బిలి, కురుపాం, పాలకొండ ఎమ్మెల్యేలు బేబీ నాయన, తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ సహా పలువురు ప్రముఖులు విజయ్ చంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు అనదికారులు పట్టణ ప్రముఖులు అక్కడికి చేరుకుని అభినందనలతో ముంచెత్తారు. అభిమానులు కేరింతలు సందడి మధ్య ఎమ్మెల్యే భారీ కేకు కత్తిరించి పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేసిన విజయ్ చంద్ర అభిమానులు పార్వతీపురం పట్టణమంతా ఫ్లెక్సీలతో అలంకరించారు. అంతకుముందు మెగా రక్తదాన, వైద్య శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించగా పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే ఎమ్మెల్యే బర్త్డే సందర్భంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ప్రముఖ వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. రోగులకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయ్ చంద్ర నీతికి, నిజాయితీకి, పనితనానికి నిలువెత్తు నిదర్శనమని, నిరంతరం ప్రజల కోసం పరితపిస్తూ ఉంటారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## విప్లవ వీరులకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మ లక్ష్మీపురం, జూలై 10 (మేజర్ న్యూస్):** గుమ్మ గ్రామంలో శ్రీకాకుళం గిరిజన రైతాంగ సాయుధ పోరాట విప్లవ వీరులు కామ్రేడ్లు వెంపటాపు సత్యం, ఆదిబట్ల కైలాసం మాష్టారుల 55వ వర్ధంతి సందర్భంగా కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి నివాళులు అర్పించారు. ఆదిభట్ల కైలాసం, వెంపటాపు సత్యంలకు ఆనాడు ప్రజల గుండెల్లో నిలిచిన ఘనత దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటాపు భారతమ్మ, గుమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివ్వాంలో ప్రభుత్వ ఏడాది పాలనపై 'తొలి అడుగు'



**గరుగుబిల్లి, జూలై 10, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై మండల పరిధిలోని శివ్వాం గ్రామం లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు బొంగు నారాయణ స్వామి, పల్ల మోహనరావు, మరడాన కృష్ణ మూర్తినాయుడు, బొంగు తిరుపతిరావు తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించా రు. ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి తదితరులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుం దన్నారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తల్లి దండ్రులే తొలిగురువులు




**సీతానగరం జూలై 10 మేజర్ న్యూస్:** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని కొత్తవలస సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు అన్నారు. గురువారం మండలం కొత్తవలస గ్రామంలో పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌లో సర్పంచ్ పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ పాఠశాల నుంచే అనేక మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. విద్యార్థులకు తల్లి దండ్రులే తొలిగురువుల న్నారు. వారి అభ్యున్నతికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రగతిపత్రాలను పరిశీలించి సామర్థ్యాలను తల్లిదండ్రులతో చర్చించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, వారికి ఇష్టమైన విద్యనే చదివించాలన్నారు. విద్యా ర్థులు చక్కటి క్రియేటివిటీతో వినూత్నంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందాలన్నారు. విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, గ్రామస్థుల సహకారంతో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సర్పంచ్ అనిత అన్నారు. మెగా పేరెంట్స్‌డే సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు డాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు, మాజీ సర్పంచ్ యండ్రపు వాసు దేవరావు,రెడ్డి గోపి, రెడ్డి అప్పారావులు, రెడ్డి సత్య నాయుడు విద్యార్థి తల్లిదండ్రులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు గౌరు నాయుడు, టీచర్స్ రామారావు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక విత్తన శుద్ధితో అధిక దిగుబడులు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 10 (మేజర్ న్యూస్):** రైతులు సామూహిక విత్తన శుద్ధితో అధిక రాబడులను పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ గొళ్ళు అన్నపూర్ణ అన్నారు. గురువారం జియ్యమ్మవలస మండలంలోని టి.కే.జమ్ము గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులుతో సామూహిక వరి విత్తనాలను, విత్తన శుద్ధి చేసిన అనంతరం మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు పెట్టుబడులు తగ్గి, దిగుబడులు పెరగడానికి తమ క్షేత్రాలలో విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవడం వలన భూమి,గాలి, నీటి, విత్తనం ద్వారా వ్యాపించే హానికరం చేసే సూక్ష్మజీవులు నుండి రక్షణ పొంది శత శాతం మొలకలు వస్తాయన్నారు. పైరు కూడా ఏపుగా పెరిగి, పురుగులు –తెగుల్లును తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటుందని గ్రామంలోని రైతులందరూ ఈ విధంగా చేయడం ప్రకృతి వ్యవసాయ పురోగాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి అల్లు సూర్యనారాయణ,సిబ్బంది యం.మోహన్ దాస్,యం. మోహన్ రైతులు అడ్డాకుల శంకర్రావు, లక్ష్మణరావు దీనమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెగా తల్లిదండ్రుల అధ్యాపకుల, ఆత్మీయ సమావేశం



**పాలకొండ, జూలై 10, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా తల్లిదండ్రుల అధ్యాపకుల, ఆత్మీయ సమావేశం ప్రిన్సిపాల్ వి.హర గోపాల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకి సుమారు 300 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ముందుగా తల్లిదండ్రులకు ఆత్మీయంగా సాధారము గా స్వాగతం తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు తరగతి గదిలో వారి యొక్క ప్రగతిని ప్రోగ్రెస్ రిపోర్ట్ ద్వారా వివరించడం జరిగింది . ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో ప్రిన్సిపాల్ వి. హర గోపాల్ కళాశాల ప్రగతి నివేదిక చదివి వినిపించారు. 2024 –25 సంవత్సరంలో కళాశాల సాధించిన ఫలితాలు, ఈ సంవత్సరంలో కళాశాలలో చేరిన విద్యార్థుని విద్యార్థి వివరాలు తెలియజేయడం జరుగుతుంది. అలాగే కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు అనగా ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు సైన్స్ విద్యార్థులకు రికార్డులు మరియు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం గురించి స్వచ్ఛమైన మినరల్ తాగునీరు సౌకర్యం గురించి వివరించడం జరిగింది. గత సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మరియు ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెమొంటోలు బహుకరించడం జరిగింది.. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు అధ్యాపకులు సామూహిక మధ్యాహ్నం భోజనం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెలమల అప్పారావు, పైల శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయులు స్నేహభావంతో బోధన చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 10 (మేజర్ న్యూస్):** ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులతో అవినాభావ సంబంధం కలిగి ఉండాలని మన్యం జిల్లా (ఐసిడిఎస్) స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల పరిషత్ అధికారిని టి.కనకదుర్గ అన్నారు. గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు స్నేహభావంతో బోధన చేపట్టాలన్నారు. అప్పుడే విద్యలో మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, అనుకున్న లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ టి. త్రివిక్రమ్ రావు, ఎంఈఓ1,2 లు బి. చంద్రశేఖర్, బిడ్డిక బీముడు, కస్తూరిబా ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీ రంజని, టిడిపి మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. అలాగే గుమ్మలక్ష్మీపురంలో వున్న చింతలగూడ వీధి ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలో మెగా పేరెంట్స్ డే లో పాఠశాల మేనేజర్ బేత కృష్ణమూర్తి నాయుడు, హెచ్ఎం. కుమారస్వామి, ఎస్ఎంసి చైర్మన్ బి.రవిబాబు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. మండలంలోని 177 అన్ని యాజమాన్య పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే సమావేశాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలల ఆవరణంలో వివిధ రకాల రంగవల్లులతో, మామిడి తోరణాలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. మరోవైపు జియమ్మ వలస మండలంలోని పెద్ద బుడ్డిడి, చిన మేరంగి,జియమ్మ వలస, బిజెపురం, శిఖబడి, టి. కే జమ్ము తదితర పాఠశాలల్లో మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించారు.

## జల్ జీవన్ మిషన్, రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గరుగుబిల్లి, జూలై 10, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావి వలస గ్రామంలో 44 లక్షల ముప్ప యి వేల రూపాయలు వ్యయముతో జల్ జీవన్ మిషన్ గ్రాంట్ ద్వారా నిర్మించిన ఇం టింటికి మంచి నీటి కుళాయి పథకమును గురువారం కురుపాం నియోజక వర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు. అదే విధంగా మహాత్మాగాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు దాదాపు అలాగే 23.94 లక్షలు అంచనా వ్యయముతో నిర్మించిన రైతు సేవా కేంద్రంను ప్రభుత్వ విప్ జగదీశ్వరి ప్రారంభించా రు. అనంతరం రైతు సేవ కేంద్రంలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు అవసరమైన కంది విత్త నాలను పంపిణీ చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేయడం జరి గిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రారంభో త్సవ కార్యక్రమం అనంతరం కూట మి ప్రభుత్వ ఏడాది పాలన విజయా లపై సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ జగదీశ్వరి తెలుగుదేశం పార్టీ నాయ కులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగం గా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభు త్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ఈకార్యక్రమం లో రావివలస ఎంపిటిసి కోట భరత్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయ కులు అక్కేన మధుసూధనరావు, మర్రాపు పురుషోత్తంనాయుడు, అంబటి తవిటి నాయుడు(రాంబా బు),ఎంపీడీవో జి పైడితల్లి, గ్రామీణ నీటి సరఫరా పథకం ఏ ఈ గోపి గౌరీశంకర్రావు,కూటమి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కు అండగా ప్రభుత్వం: మంత్రి సంధ్యారాణి



**పాచిపెంట/ సాలూరు, జులై 10, మేజర్ న్యూస్:** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గురువారం సాలూరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు - అధ్యాపకుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా సాలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యంపిసి చదువుకుని ఇంటర్మీడియట్ పరీక్షల్లో 1000 మార్కులకు 967 మార్కులు వచ్చిన కె.రోహిత్ నాయుడును మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కె.రోహిత్ నాయుడుకు అమరావతి విట్స్‌లో ఇంజినీరింగ్ సీటు రావడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి, లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులను అర్థం చేసుకోవాలని, వారు మన కోసం ఎంతో కష్టపడుతున్నారని వారిని బాధ పెట్టకూడదనే పరిపక్వత విద్యార్థులకు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల తల్లిదండ్రులకు నమ్మకం, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం కలుగుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు చాలా ధైర్యవంతులని, చదువులో మేధావులని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రమశిక్షణ, విజ్ఞాన వికాశం,పాజిటివ్ ఆలోచనలు, మాట్లాడే విధానం, ఆటపాటలల్లో మంచి అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల, పాఠశాలల్లో అన్ని పరికరాలతో ల్యాబ్స్ ఉన్నాయని,నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పెడుతున్నామని, కళాశాల, పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే పుస్తకాలు,బ్యాగ్,యూనిఫాం, బూట్లు అన్ని ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో క్వాలిఫైడ్ అధ్యాపకులు ఉంటారని వారి సంరక్షణలో ప్రతీ విద్యార్థి ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల్లో ఆడుకోవడానికి విశాలమైన ఆట స్థలాలు ఉన్నాయని, ప్రవేట్ పాఠశాలల్లో చదువు ఇరుకు గదుల్లోనే ఉంటుందని మంత్రి అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చేర్పించాలని కోరారు. వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం భాద్యత తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిషన్ కిట్స్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం పాఠశాల, కళాశాలలో మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు డుమ్మా పథక సంచాకులు కె. రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖధికారి డి.రాజ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అల్లు సత్యవతి, హైస్కూల్ హెడ్మాస్టర్ ఎన్.జ్యోతి,ఎం.ఆర్ ఓ బి. నీలకంఠా రావు, ఎం .డి.ఓ జి.పార్వతి,ఎం ఈ. ఓ ఎన్. వెంకటరావు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ డే వేడుకలు



**తెర్లాం జూలై 10 (మేజర్ న్యూస్ ) :** రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునే మెగా పేరెంట్స్ డే వేడుకలు గురువారం తెర్లాంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పాఠ శాలలోను తల్లిదండ్రులతో సమావేశాలు వారితో రంగవల్లికలు ఆటలు పోటీలు పిల్లలకు మొక్కలు పెంపకం పై పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్దవోలు ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువుల పైన వారు చేస్తున్న చర్యలు పైన దృష్టి సారించాలని సూచించారు. అలాగే బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్విని చేసుకునేందుకు ప్రోత్సహించాలని ఆయన కోరారు అలాగే పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అది అందరి బాధ్యత అనీ ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా పిల్లల జాగ్రత్తల పైన శ్రద్ధ తీసుకొని పాఠశాలలకు తరలివచ్చే ఏర్పాటులో తల్లిదండ్రుల సహకరించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా జరిగిన పోటీలలో విజేతలకు బహుమతుల ప్రధాన విందు పలురకాల కార్యక్రమాలను జరుపుకొన్నారు .కార్యక్రమంలో వీరితోపాటు గ్రామ ఉప సర్పంచ్ పెద్దలు తల్లిదండ్రులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు

## విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం

### ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గరుగుబిల్లి, జులై 10, మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు భాగస్వామ్యం కీలక మని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిం చిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమా వేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పేరెంట్స్ టీచర్స్ సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ జగదీశ్వరికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ జగదీ శ్వరి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు.విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం ముం దుకు సాగుతుందన్నారు.రాష్ట్ర స్థాయిలో విద్యా రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేస్తున్నారన్నారు.విద్యా వ్యవస్థలో ఇది సరికొత్త అధ్యాయ మని, ఉన్నత విద్యను అభ్యసించి విద్య పట్ల మక్కువతో విద్య ద్వారా నే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సరికొత్త విప్లవమని అభి వర్ణించారు.విద్యా వ్యవస్థలో సమూ ల మార్పుల కోసం విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుకొని ముందుకు నడిపించేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయని అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు.ఈకార్య క్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శులు వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, దత్తి లక్ష్మణరావు, ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్, మండల టిడిపి కన్వీనర్ అక్కేన మధుసూధనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, మరడాన తవిటినాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), ఎం బి విజయవాంకుసం, ఎంపీడీవో జి పైడితల్లి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థు లు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి ఉత్సవాలు



**పూసపాటిరేగ, జులై 10, మేజర్ న్యూస్:** మండలంలోని కందివలస సమీపంలో ఉన్న శిరిడి సాయి సన్నిధిలో గురు పౌర్ణమి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. వేకువ జామ్ నుంచే భక్తులు బాబా వారిని దర్శించుకొనేందుకు వేలాదిగా తరలివచ్చారు. మహిమాన్విత శిరిడి సాయి స్థూపం లో ఐదు కోట్ల విలువైన సాయి నామ పుస్తకాలను భక్తులు నిక్షిప్తం చేశారు. కోరిన వరాలు ప్రసాదించే సాయిబాబా సత్య వ్రతాల కార్యక్రమంలో భక్తులు పాల్గొని కుంకుమ పూజలతో పాటు సాయి వ్రతాలను నిర్వహించారు. సాయి సత్య వ్రతాల వల్ల మహిమాన్విత కోరికలు ప్రసాదిస్తాయని ఈ సందర్భంగా సాయి గురు అయిన విజయరామయ్య భక్తులకు వివరించారు. అనంతరం షిరిడి సాయి దర్శనానికి వేలాదిమందిగా భక్తులు తరలివచ్చి బాబా వారి నిజరూప దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా వేలాదిమంది భక్తులు స్వీకరించారు.

## శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**గరుగుబిల్లి, జూలై 10, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురుపౌర్ణమి సంద ర్భంగా శ్రీషిరిడి సాయిబాబా ఆల యంలో ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించిన అనంతరం పాలాభిషేకం కార్యక్రమము జరి గింది.గురుపౌర్ణమి సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీషిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు జరిపారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ అనగా దేవి సహిత జై గురుదత్త హోమాలను నిర్వహించా రు.మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమము జరిగింది.అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరిం చారు.సాయంకాలం గ్రామంలోని ఆయా వీధుల్లో శ్రీస్వామివారి పల్లకి సేవతో తిరువీధి మహోత్సవమును నిర్వహించారు.గురుపౌర్ణమి సంద ర్భంగా భక్తులకు ఉచిత ప్రసాదము ను పంపిణీ చేశారు.

## మన విద్యార్థులందరూ మాణిక్యాలు

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం, జూలై 10,మేజర్ న్యూస్:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మన విద్యార్థులందరూ మాణిక్యాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రసంశించారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ( పీటీఎం 2.0 ) పండగ వాతావరణంలో గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగింది. ఈ సందర్భంగా పార్వతీపురం మండలం కొత్తవలసలోని కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన పీటీఎం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పించడం జరిగిందని అన్నారు. ఆంగ్లంలో బోధన, డిజిటల్ తరగతి గదులు, పాఠశాలలో చేరిన వెంటనే విద్యార్థులందరికీ ఉచితంగా స్కూల్ బ్యాగ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్ వంటివి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించడం, నాణ్యమైన విద్యతో పాటు పిల్లల ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లల్లో విద్యను ప్రోత్స హించేందుకు తల్లికి వందనం కింద రూ.15 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని అన్నారు. కావున విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని విద్యార్థులు బాగా చదువుతారని, గత మూడేళ్లుగా పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.ఇక్కడ సుమారు 50 మంది వరకు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని, అలాగే ఎన్ఎంఎంఎస్ లో 9 మందికి ఉపకార వేతనాలు కూడా రావడం సంతోషకర మన్నారు. ఇక్కడ షైనింగ్ స్టార్స్ కి ఎంపికైన విద్యార్థులు ఉన్నారని, ఈ విద్యా సం.లో కూడా మరింత మంది షైనింగ్ స్టార్స్ రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ మాణిక్యాలని, తల్లితండ్రులు విద్యార్థులను శ్రద్ధగా చదివించి, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడితే మన పిల్లలు మరిన్ని విజయాలు సాధిస్తారని అన్నారు. ఇప్పటికే మన విద్యార్థులు రాష్ట్రానికి ఒక ఐకానిక్ గా ఉన్నారని, భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులతో తల్లులకు పుష్పాలిచ్చి తల్లికి వందనం చేయించారు. తల్లుల పేరిట మొక్కలను విద్యార్థులతో నాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో సెషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలను కలెక్టర్ తిలకించారు. అంతకుముందు స్థానిక డీవీవీఎం పురపాలక ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి విద్యాబోధన, మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం ఇతర కార్యక్రమాల పట్ల వివరాలు అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొని, ఎస్సీసీ విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులతో ముచ్చటించి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**గరుగుబిల్లి, జూలై 10, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖకు సంబం ధించిన అభివృద్ధి పనులు చేపట్ట నున్న నేపథ్యంలో గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తు న్నారు.ప్రస్తుతం గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు పార్వతీపురం ప్రధాన విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా జరుగుతోంది.అయితే గాలులతో పాటు ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడిన సమయంలో పార్వతీపురం నుంచి గరుగుబిల్లి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. విద్యుత్తు సరఫరా నిలిచిపోతున్న సమయంలో విని యోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా సీతానగరం మండలం బూర్జి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా కు ఇబ్బందులు లేకుండా ఉండేలా దాదాపు రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయం తో ప్రత్యేకంగా లైను ఏర్పాటు పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి.ఈమేరకు బూర్జి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గరుగు బిల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ కు విద్యు త్ సరఫరా నిమిత్తం అవసరమైన పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బదే శ్రీనువాసనాయుడు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, రావుపల్లి కొత్తూరు, తులసిరామినా యుడువలస, గొట్టివలస ,మరు పెంట, దలాయివలస, బురదవెంక టాపురం, పెద్దూరు, కొత్తపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుంద ని తెలిపారు.నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయ%శీ%ను గమనిం చాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బదే శ్రీనువాసనాయుడు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య వసతులు: ఎమ్మెల్యే బేబినాయన



**బాడంగి, జూలై 10, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల కంటే అనేక రెట్లు అధికంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కు వసతి సౌకర్యం ఏకరూప దుస్తులు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్స్ ( బుక్స్ షూస్ సాక్సులు) ముఖ్యంగా విజ్ఞానవంతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుంది అని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు అన్నారు గురువారం మండలంలోని గజరాయిని వలస గ్రామంలో నూతన విద్యా విధానం ద్వారా ఏర్పాటైన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను వారు ప్రారంభించారు తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం లో వారు పాల్గొన్నారు గ్రామీణ అభ్యుదయ ఫౌండేషన్ ద్వారా 17 మంది నిరుపేద విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేశారు పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులు తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు తదుపరి గొల్లాది గ్రామంలో పల్లె బంగారం కార్యక్రమంలో భాగంగా నూతన రహదారికి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, గ్రామ సర్పంచ్ సత్యం, ఎల్ సత్యం, ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల భాగస్వామ్యం కీలకం




కురుపాం, జూలై 10, మేజర్ న్యూస్: కురుపాం మండలం మొండెంఖల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో మెగా పేరెంట్ టీచర్స్ మీట్ లో పాల్గొన్న మొండెంఖల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రజ్ఞ. డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడు తూ విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. విద్య ప్రమాణాలను పెంచుతున్న విద్య శాఖ మంత్రి నారా లోకేష్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పిల్లలు పట్ల తల్లితండులు తీసుకోవలసిన జాగ్రత్తలు చెప్పారు. యువత చెడు వేసనాలకుబానిన కాకూడదు అని ఆలా చూసుకోవలసిన బాధ్యత స్కూల్లో ఉపాధ్యాయులది ఎంత ఉందో ఇంటి దగ్గర తల్లిదండ్రులు ఇంకాఎక్కువ బాధ్యత ఉందని అన్నారు. తల్లిదండ్రులకు పిల్లలు ఆరోగ్య సమస్యలు ఏవి చెప్పిన అలాగే స్కూల్ లో ఉపాధ్యాయులకు చెప్పిన వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని అన్నారు. ప్రతి గురువారం స్కూల్లో పిల్లలందరికీ ఆరోగ్య తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చిన్నపిల్లలు చేసిన నృత్యాలు, పిరమిడ్స్ ఆకర్షనీయంగా అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కొండగొర్రి ముత్యాలు, వ్యాయామ ఉపాధ్యాయులు మాధవ, స్కూల్ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ భారతి, హెల్త్ అసిస్టెంట్ జే తిరుపతిరావు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### ఎమ్మెల్యే నాగ మాధవి వెల్లడి



పూసపాటిరేగ, జూలై 10, మేజర్ న్యూస్: విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదలతో కష్టించి ప్రణాళిక బద్ధంగా చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చుని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే లోకో నాగ మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల మాదిరిగానే కళాశాలకు కూడా విద్యార్థులు కావలసిన పుస్తకాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూనే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అంతకుముందు కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసిన ఎమ్మెల్యే మాధవి అనంతరం కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికను ప్రిన్సిపాల్ హనుమంతరావు ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి వివరించారు.

## విద్యార్థులకు విలువలు తెలియజేసేది గురువులే: ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం, జులై 10, మేజర్ న్యూస్ : జీవితంలో ఏ వ్యక్తికైనా బతుకు విలువ, మెతుకు విలువ తెలియజేసేది గురువులు మాత్రమేనని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర స్పష్టం చేశారు పార్వతీపురం జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వారి భవిష్యత్తు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జీవితంలో తల్లిదండ్రులను చదువు చెప్పిన ఉపాధ్యాయులను పుట్టి పెరిగిన ఊరును ఎట్టి పరిస్థితుల్లోనూ మరిచిపోకూడదని ఉద్బోధించారు. పిల్లలు చిన్నప్పుడే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగడం ద్వారా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని వెల్లడించారు తల్లిదండ్రులు కలలు గని సాధించలేని వాటిని పిల్లలు సాధించి వారి కళ్ళల్లో ఆనందం చూడాలని సూచించారు అలాగే ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలు భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహనతో ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు గతంలో ఎన్నడు లేని విధంగా మంత్రి లోకేష్ ఏపీ విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని తెలిపారు పిల్లలకి నాణ్యమైన చదువు అందించిన ద్వారానే సమాజం తద్వారా రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




బాడంగి, జూలై 10, మేజర్ న్యూస్: స్థానిక జడ్పీ పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు ముందుగా తల్లిదండ్రులకు పిల్లల యొక్క విద్యాప్రగతి గురించి ఉపాధ్యాయులు వివరించారు అనంతరం క్రీడా పోటీలలో తల్లిదండ్రులతో పాటు బుడా చైర్మన్ కూడా తగ్ ఆఫ్ వార్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేసి ఆశీర్వాదాలు పొందారు ప్రతీఒక విద్యార్థికి ఓ మొక్క చొప్పున బహుకరించారు అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ ఈ తల్లిదండ్రులు సమావేశానికి అందరు తల్లిదండ్రులు హాజరవడం చూస్తుంటే తమ పిల్లల పట్ల తల్లిదండ్రుల చూపిస్తున్న శ్రద్ధ, భాద్యత పెరిగిందని ప్రభుత్వం కూడా విద్యా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తుందని విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం,సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ అందిస్తుందని ఇవే కాకుండా ప్రభుత్వం ఎవరూ చేయని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం వీకే ఫ్యామిలీ ఫౌండేషన్, క్రేజీబి సర్వీసెస్ సమకూర్చిన ఎనిమిది సైకిల్స్ విద్యార్థినులకు అందజేశారు, ఓ దివ్యాంగ విద్యార్థికి ట్రైసైకిల్ అందించారు, ఇటీవల పదో తరగతి పరీక్షల్లోఉత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఆర్ఆర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ చైర్మన్ పెంట.రమేష్ వారి తల్లిదండ్రుల సమక్షంలో లక్ష రూపాయల చెక్కును ప్రోత్సాహక బహుమతిగా అందించారు.వచ్చే ఏడాది కూడా 10వ తరగతిలో 590 మార్కులు దాటిన విద్యార్థులకు లక్ష రూపాయలు బహుమతిగా అందిస్తానని ప్రకటించారు.

## నడిరోడ్డుపై విద్యార్థులను కూర్చోబెట్టి కార్యక్రమమా..?



- పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీ నిర్వహించి , మిగిలిన కార్యక్రమం రోడ్డుపై ఎందుకు ఏర్పాటు చేశారు.?
- అత్యుత్సాహంగా ప్రధానోపాధ్యాయుడు వ్యవహారం శైలి
- బాధ్యుడైన ఉపాధ్యాయుడిపై చర్యకు పలువురు డిమాండ్
- డిఇఓ దృష్టికి తీసుకు వెళ్తామంటున్న ఎంఈఓ శ్యామ్ సుందరరావు

మక్కువ, జూలై 10,(మేజర్ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీ.. కార్యక్రమం ఓ ప్రధానోపాధ్యాయుడు అత్యుత్సాహం కారణంగా విమర్శల పాలయింది. పాఠశాలలో విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మమేకమై చేయాల్సిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమంలో భాగంగా పాలాభిషేకం కార్యక్రమం అభం శుభం తెలియని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నిత్యం రద్దీగా వాహనాలు రాకపోకలు సాగించే నడిరోడ్డుపై నిలబెట్టి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడంపై పలువురు విమర్శిస్తున్నారు. పాఠశాలలో పేరెంట్స్ దే కార్యక్రమం నిర్వహించడం వరకు బాగానే ఉంది. మిగతా కార్యక్రమం విద్యార్థులను రోడ్డుపై నిలబెట్టి చేపట్టడం నిర్వహించడం విశేషం . వివరాల్లోకి వెళితే... పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , మార్కొండ పుట్టి గ్రామంలో గల మోడల్ ప్రైమరీ పాఠశాల చెందిన విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలతో గురువారం నాడు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు మండల వెంకట్రావు ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమం నిర్వహించారు. అయితే పాఠశాలలో కార్యక్రమం నిర్వహించినప్పటికీ , పాలాభిషేకం కార్యక్రమం మాత్రం సంబంధిత ప్రధానోపాధ్యాయుడు మండల వెంకట్రావు అత్యుత్సాహం ప్రదర్శించి నిత్యము రద్దీగా ఉండే దుగ్గేరు – మక్కువ రోడ్డుపై నిర్వహించడం పలు విమర్శలకు దారితీసింది. అదే రోడ్డుపై బస్సుల తో పాటు ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తుంటే సదరు ప్రధానోపాధ్యాయుల వారు వాహనాలు నెమ్మదిగా వెళ్లాలని మైక్ లో చెప్పడం కూడా విశేషం. నడిరోడ్డుపై మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం పై పలు విమర్శిస్తున్నారు. అదే కార్యక్రమం పాఠశాలలో చేసుంటే బాగుండేదని పలువురు అంటున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేటప్పుడు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో చేపట్టే సమయంలో రోడ్డుపై బస్సులు ఇతర వాహనాలు రాకపోకల సాగించే సమయంలో జరగకూడని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. సదరు ప్రధానోపాధ్యాయుడు మండల వెంకట్రావు ప్రదర్శించిన అత్యుత్సాహం కారణంగా మండలంలో మార్కొండ పుట్టి గ్రామంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమంలో భాగంగా నడిరోడ్డు పై విద్యార్థులను కూర్చుండబెట్టి నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమం ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసిందని పలువులు విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమం నడిరోడ్డుపై నిర్వహించేందుకు సదరు ప్రధానోపాధ్యాయులు ముందస్తుగా ఉన్నతాధికారుల నుంచి ఏమైనా అనుమతులు తీసుకున్నారా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అభం శుభం తెలియని చిన్నారులను నడిరోడ్డుపై కూర్చుని పెట్టి నిర్లక్ష్యంగా ఈ విధమైన కార్యక్రమం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని పదవులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తేలు శ్రీరాములు నాయుడు కూడా పాల్గొనడం విశేషం.

**డీఈవో దృష్టికి తీసుకు వెళ్తాం : ఎంఈఓ, డి శ్యాంసుందరరావు**

మక్కువ మండలం మార్కుండ పుట్టి మోడల్ ప్రైమరీ పాఠశాలలో నిర్వహించాల్సిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీ కార్యక్రమంలో పాలాభిషేకం కార్యక్రమం చిన్నారులను కూర్చుని పెట్టి పాలాభిషేకం చేయడం పై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. పాఠశాలలో సరిపడా స్థలం లేనందున రోడ్డుపై కార్యక్రమం నిర్వహించినట్టు సదరు ప్రధానోపాధ్యాయులు తెలిపారని ఎంఈఓ తెలిపారు. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.

## విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలి



**పాచిపెంట, జూలై 10, మేజర్ న్యూస్:** విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని ఎంపీపీ బి.ప్రమీల అన్నారు. మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువుల పట్ల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థులు మంచి మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులే నేర్పించాలన్నారు. నేటి సమాజంలో ఆరువ తరగతి నుంచే విద్యార్థులు గంజాయి ధూమపానం, మద్యపానం, వంటి దురాల బాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటూ అతి తక్కువ వయసులోనే మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు స్కూలు విడిచిపెట్టిన తర్వాత సకాలంలో ఇంటికి వస్తున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు పరిశీలించాలన్నారు. విద్యార్థులకు అవసరమైన వసతులు అన్నీ కూడా పాఠశాలల్లో కళాశాలల్లో ఉన్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో పాత్రో, వైస్ ఎంపీపీ మీసాల నారాయణ, ఎంపీటీసీలు దండి ఏడుకొండలు, పల్లెడ ఉమామహేశ్వరరావు జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం ఈశ్వరరావు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఘూన్సీ ఎస్ఎంసి చైర్మన్ ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## విలువలతో కూడిన విద్యే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**దత్తిరాజేరు జూలై 10 (మేజర్ న్యూస్):** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విలువల తో కూడిన విద్య అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలో మరడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్- టీచర్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నాణ్యమైన విద్యను తక్కువ ఖర్చుతో పేదలకు, మధ్యతరగతి ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో అనేక సంస్కరణలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో బుక్స్ యూనిఫారం కిట్లు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులకు, మధ్య సత్సంబంధాలు పెరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ మెగా పేరెంట్స్ కార్యక్రమం చక్కని వేదిక అన్నారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖా మాత్యులు నారా లోకేష్ స్టార్ సైనిస్ పేరుతో ప్రత్యేక పథకం ద్వారా నగదు బహుమతి అందజేయడంతో పాటు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి నేరుగా విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి విద్యార్థుల్లో మంచి ప్రేరణ కల్పించే దిశగా చర్యలు చేపట్టారన్నారు. ఇటీవల ప్రభుత్వము తల్లికి వందనం తల్లికి వందనం పథకం దచెప్పున ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ త్వరగా చదువుతున్న విద్యార్థులు ప్రతి ఒక్కరికి 15వేలు రూపాయలు చెప్పున అందించడం జరిగిందన్నారు. ఇలాంటివన్నీ మీరందరూ దృష్టిలో ఉంచుకొని, చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా ప్రభుత్వం చేపడుతున్న సేవలను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకొని జన్మదిన అభివృద్ధి చెందాలన్నారు. ఇంతటి చక్కటి వాతావరణంలో మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. తొలిత విగ్రహానికి పపూలమాలవేసారు.అలాగే విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనాలు కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ మోహన్ రావు, ఎంఈఓ సుధాకర్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ తవిటి నాయుడు, సర్పంచ్ పోతల రామలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ గణపతి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పలువురు మండల టిడిపి నాయకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో మెగా పేరెంట్-టీచర్ సమావేశం



**బాడంగి, జూలై 10, మేజర్ న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం, ఎరుకులపాకలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ అట్టహాసంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి తల్లిదండ్రులకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, సెగ్మెంట్ ఎంపీటీసీ పాలవలస గౌరులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాల సదుపాయాలను కల్పిస్తూ విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ శిక్షణ, మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉత్తమ విద్య పొందేలా ప్రోత్సహించాల్సిన అవసరముందని వారు సూచించారు. ఉపాధ్యాయులతో కలిసి వారు విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను బహుకరించారు ఈ కార్యక్రమం గ్రామస్థులందరినీ ఆకట్టుకుని ప్రభుత్వ విద్యా పట్ల అవగాహనను పెంపొందించిందని వారు తెలిపారు

## నాడు నేడు తో పాఠశాలలను మరింత దిగజార్చిన వైసీపీ




**చీపురుపల్లి జూలై 10 మేజర్ న్యూస్:** నాడు నేడు పేరుతో పాఠశాలలను గత వైసీపీ ప్రభుత్వం మరింత దిగజార్చిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు విమర్శించారు. మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ తో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు గట్టి పునాదులు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పాఠశాలలో జరుగుతున్న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ లో భాగంగా గరివిడి మండలం గోట్నంది గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి యొక్క ఉన్నతి కోసం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని, ప్రతి విద్యార్థి ఎలా చదువుతున్నాడు, ప్రవర్తన ఎలా ఉంది అని తెలుసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. గత ఐదేళ్లలో పాఠశాలల్లో నాడు నేడు పేరుతో కనీస వసతులు కూడా కల్పించకుండా నిర్వీర్యం చేశారని, నేడు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో నాణ్యమైన విద్యతో పాటు సన్న బియ్యంతో మంచి భోజనం అందిస్తున్నారని రామ మల్లిక్ నాయుడు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని, భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా సీట్లు లేవని చెప్పే రోజులు వస్తాయని అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. యూపీ పాఠశాల నుండి హైస్కూలుగా ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు చొరవతో అప్గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు సారేపాక సురేష్, బలరాం, మొసలికంటి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు

## పిట్ట కొంచెం.... కూత ఘనం.... ..





- **17 ఏళ్లకే శాస్త్రవేత్త అయిన సిద్ధూ**
- **పవన్ కళ్యాణ్‌తో సెహభాష్ అనిపించుకున్న సిద్దు**

**తెర్లాం జూలై 10 (మేజర్ న్యూస్ ) :** పువ్వు పుట్టగానే పరిమళిం చదు.. అలాగే మనిషి పుట్టుకతోనే విద్యావేత్త.. శాస్త్రవేత్త కాలేరు. 17 ఏళ్లకే శాస్త్రవేత్తగా మారిన సిద్దు అందరి చేత శభాష్ అనిపించుకుంటూ.. . పిట్ట కొంచెం... కూత ఘనం...! అన్న చందంగా అతని మేధస్సుకు హ్యాట్సాఫ్ చెబుతున్న సంఘటన ఇది.. ఇక వివరాల్లోకి వెళితే మారుమూల కు గ్రామం. మండల పరిధిలోని పూనువలస పంచాయతీ మధుర జే. కొత్తవలస గ్రామానికి చెందిన రాజాపు సిద్దు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం రాజాం .జి సి ఎస్ ఆర్ కాలేజ్ చదువుతున్నాడు. అతను ఆర్థిక స్తోమత లేక దాదాపు తన స్వగ్రామం నుంచి కాలేజీకి వెళ్లేందుకు సుమారు 15 కిలోమీటర్ల దూరం కావడంతో బస్సు మీద వెళ్లే ఆర్థిక స్తోమత లేక కాలినడకన చేరలేక చిన్న సైకిల్ కొనుగోలు .చేసి దానిపై తరగతులకు వె డుతున్నాడు. కాలక్రమేనా అతని వెళ్లి రావడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మనసులో ఏదో బాధ అతను వెంటాడుతూ ఏదో చేయాలని తపనతో ఆలోచనలో పడ్డాడు. ఆ ఆలోచన ఈరోజు ప్రపంచానికే కనువిప్పు కలిగేలా శాస్త్రవేత్తగా మారాడు. తొలు త సైకిల్ కు బ్యాటరీ అమర్చి తద్వారా చార్జింగ్ సైకిల్ ఏర్పాటు చేసుకునేందుకు ఇంజన్ పార్టులు ఢిల్లీ రాజస్థాన్ పట్టణాలనుంచి ఆన్లైన్ ద్వారా సామాగ్రిని తెప్పించి తన స్నేహితుల సహాయంతో సైకిల్ ఇంజిన్ అమర్చి విజయ నేత గా విజయం సాధించాడు. సైకిల్ కి బ్యాటరీ అమర్చి మూడు గంటలు చార్జింగ్ పెట్టిన ఆ బ్యాటరీ సైకిల్ సుమారు 80 కిలోమీటర్ల వరకు ప్రయాణించి వచ్చినని రుజువు చేశాడు. జె .కొత్తవలస గ్రామానికి చెందిన రాజపుసిద్దు తమ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుని సిద్ధుని చదివించడానికి యమయాతన పడుతున్న తల్లిదండ్రుల కష్టాన్ని చూసి తాను ఎలాగైనా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు తన వంతు ఆర్థిక స్తోమతను అందించి ఆదుకోవాలని తపనతో ఇంటర్మీడియట్ చదువును కొనసాగిస్తున్నాడు . హై స్కూల్ చదువుతున్న రోజుల్లో సైన్స్ ప్రదర్శనలు ప్రాజెక్టు వర్క్ చేస్తున్న అనుభవం రంగరించుకొని బ్యాటరీ సైకిల్ తయారు చేసి దానికి చార్జింగ్ పెట్టుకునే ఏర్పాటు చేసి సాధించిన ఘనత సిద్ధిదే అని చెప్పక తప్పదు. అతను మేధాశక్తిని గ్రహించి తెలుసుకున్న ప్రస్తుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి ఆకర్షితుడై ఇతను చేసిన ప్రయోగాన్ని మెచ్చుకొని లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించిన ఆయన ఉదారతకు హ్యాట్సాఫ్ చెప్పక తప్పదు. ఇలా ఇంకా ఎన్నెన్నో విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుందామా.. మరి...!

# తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో కొణతాల



అనకాపల్లి ప్రతినిధి, జూలై 10, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం లో విద్య వ్యవస్థలో సమూల మార్పులుతో ముందుకు వెళుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు పనిచేస్తున్నామని మాజీమంత్రి,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు.మండలంలో గల మమిడిపాలెం గ్రామంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పిల్లలతో ఆఓత్మీయ సమావేశం ను గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత సంవత్సరం, ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నరు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న మౌలిక వసతులను తల్లిదండ్రులు పరిశీలించాలని కోరారు. కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరు విద్యార్థులందరికీ తల్లికి వందనం' కార్యక్రమం ద్వారాఒక్కో విద్యార్థికి 13000 రూపాయలు ప్రయోజనాలు అందించామని అన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద సన్నబియ్యంతో రుచికరమైన భోజనం ను తమ ప్రభుత్వం అందిస్తున్నదని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, షూ, పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, అర్బన్ ఫైనాన్స్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ , మమిడిపాలెం గ్రామ సర్పంచ్ పుడి పరిదేసి నాయుడు. మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమమైన విద్యాను అభ్యసించి మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ డీసీఎంఎస్ చైర్మన్ బాలాజీ, అనకాపల్లి డి ఎస్పీ శ్రావణి, సిఐ అశోక్ కుమార్ ,హైస్కూల్ చైర్మన్, లోకవరపు పరమేశ్వరి నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై ప్రధానంగా చర్చించారు.

## టి డి ఆర్ బాండ్లను వ్యతిరేకిస్తూ 24 గంటల దీక్ష జయప్రదం చేయండి - సిపిఎం



అచ్చుతాపురం, జూలై 10, మేజర్‌న్యూస్: అచ్చుతాపురం నుండిబి అనకాపల్లి రోడ్డు నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం ఇల్లు, షాపులు ,భూములు ,స్థలాలు కు ఒకేసారి నష్టపరిహారం ఇవ్వాలని రేపు మునగపాక లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 24 గంటల దీక్షకు నిర్వాస్తులులందరూ సంఘీభావం ప్రకటించి తమ నిరసన తెలియజేయాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ సందర్భంగా అచ్యుతాపురం మండల కన్వీనర్ ఆర్ రాము సీనియర్ నాయకులు కాండ్రేగుల రామ సదాశివరావు మునగపాక సిపిఎం నాయకులు ఎస్ బ్రహ్మాజీ మాట్లాడుతూ అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో స్థలాలు, ఇల్లు, షాపులు కోల్పోయిన బాదితులకు నగదు రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి ప్రభుత్వం మాట తప్పింది అధికార పగ్గాలు చేపట్టాక ఏకపక్షంగా టిడిఆర్ బాండ్ ఇస్తామని చెప్పడం నిర్వాసితులను దగ చేయడమే ఇల్లు ,షాపులు, భూములు కోల్పోయిన వారికి ఇల్లు కట్టుకోవాలంటే టి డి ఆర్ బాండ్లు ఎందుకు పనికిరావు గ్రామీణ ప్రాంతంలో టిడిఆర్ బాండ్లు ఇవ్వడం వలన మన నిర్వాసితులకు అన్యాయం జరుగుతుంది 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులు అంగీకరించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి చట్ట ప్రకారం పరిహారం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం ,రెవెన్యూ అధికారులు గ్రామ సభల్లో టిడిఆర్ లు వ్యతిరేకించారు అయినా ప్రభుత్వం రోడ్డు విస్తరణలో పోతున్న ఇల్లు, స్థలాలు ,షాపులు ఒకేసారి నష్టపరిహారం ఇవ్వాలి. టిడిఆర్ బాండ్లు ఎవరూ తీసుకోరు కాబట్టి ప్రభుత్వం యంత్రాంగం వెంటనే సర్వస్వం కోల్పోతున్న రోడ్డు నిర్వాసితులకు న్యాయం చేయాలని జరిగే 24 గంటల దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో కూంద్రపు .సోము నాయుడు ,శరగడం .కన్ను నాయుడు ,కాండ్రేగుల. బాబురావు పాల్గున్నారు.

## శ్రీ శిరిడి సాయిను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



అచ్చుతాపురం, జూలై 10, మేజర్‌న్యూస్: అచ్చుతాపురం మండలం..ఎస్ జెడ్ దెబ్బపాలెం గ్రామంలో షిరిడి సాయి ఆలయంలో గురుపౌర్ణమి మహోత్సవం సందర్భంగా పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నాడు దెబ్బపాలెం.శ్రీ షిరిడిసాయి స్వామివారి దర్శించుకున్న ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ . స్వామివారికి విశేష పూజలు నిర్వహించిన వీరిని ఆలయ కమిటీ వేద పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే... రాష్ట్ర ప్రజలకు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి తీర్థ ప్రసాదములు భక్తులు, ప్రజలు స్వీకరించాలని .. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యను ఆలయ కమిటీ సత్కరించారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

## బంగారం పాలంలో సూపరిపాలనకు తొలి అడుగు



సబ్బవరం, జూలై 10, మేజర్‌న్యూస్: సబ్బవరం మండలం బంగారమ్మ పాలెం గ్రామ పంచాయతీ లో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా మాజీ శాసన సభ్యులు, పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి ఆదర్యం లో తెలుగుదేశం పార్టీ యువనాయకుడు గండి వంశీ దీప్ ప్రతి ఇంటి కి వెళ్లి ప్రభుత్వం పథక లు, కోసం వారికీ వున్న సమస్యలు ను అడిగి తెలుసు కున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు, గండి ముత్యాలు నాయుడు,ఆకుల గణేష్, గోవింద్,దాడి అప్పారావు,దొడ్డి రాము, దొడ్డి రాజు కోటి, దాడి సూరిబాబు, ఆడారి వెంకట్,శిలపారాశెట్టి సత్యనారాయణ, మరియు భారీగా గ్రామ ప్రజలు పాల్గున్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



సబ్బవరం, జూలై 10, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ,సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొనడం జరిగినది ,ఈ సందర్భంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులు భవిష్యత్తు కోసం ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు మౌలిక సదుపాయాలు పాఠశాలల అభివృద్ధి కొరకు శ్రద్ధ చూపిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ,అనంతరం స్కూల్ ప్రాంగణంలో పిల్లలు యొక్క తల్లిదండ్రుల తో కలిసి మొక్కలు నాటడం జరిగింది ,స్కూలు పిల్లలతో వారి యొక్క తల్లులకు పాదాభివందనం చేయించడం జరిగినది అనంతరం 2024 - 25 సంవత్సరం పదో తరగతిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన పిల్లలను సత్కరించి పాఠశాలలో నిర్వహించిన ఆటలు పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులు అందజేసి ఓపెన్ హౌస్ ఫోటో బూత్ పిల్లలతో కలిసి ఫోటో దిగిరు, మల్లాడిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాజీ శాసనసభ్యులు గండి బాబ్జీ షాప్ డైరెక్టర్ పి బి ఎస్ ఎన్ రాజు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో తాసిల్దార్ ఈ చిన్నకృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ అనిత , మండల స్పెషల్ ఆఫీసర్ రమా మణి , మండల వైస్ ఎంపీపీ మామిడి కొండాజి లక్ష్మి,మండల ప్రజా పరిషత్ అధికారి పి పద్మజ , మండల రెవెన్యూ అధికారి చిన్ని కృష్ణ , మండల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ లక్ష్మణరావు ,రవీంద్ర పాఠశాల హెడ్మాస్టర్ తిరుపతి రావు ,, గ్రామ సర్పంచ్ డి ప్రసాద్ రావు వైస్ సర్పంచ్ ఎం లక్ష్మణరావు ,మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు ,ఇందల వెంకటరమణ , సాలాపు వెంకటేశ్వరరావు , అయితే సింహాచలం నాయుడు ,మామిడి లక్ష్మి కొండాజి , బైలపూడి దేవుడి బాబు , సింగంపల్లి శ్రీనివాసరావు ,బయలుపూడి హరి గోపాల్ , రాపర్తి కిషోర్ , కొరుపోలు రామునాయుడు ,బంతి కోళ్ల పద్మ , దొడ్డి సూర్య ప్రకాష్ , గొర్లి అప్పారావు , ఆర్ఎస్ నాయుడు ,తాటిపాముల శేఖర్ ,కొల్లి కృష్ణ , స్కూల్ చైర్మన్ శంకర్రావు , కంచిపాటి రాంబాబు , పల్లి మంగరాజు , చిత్రాడ శ్రీను , పల్లా రమణ ,జెట్టి ప్రసాద , సబ్బవరపు రమణ , కిల్లి వెంకట సత్యనారాయణ , బొడ్డపల్లి సూరిబాబు , పళ్ళ శివ వాకాడ తేజ , గండి నవీన్ , కోరుకొండ నాయుడు , వెన్నెల నరేష్ ,మడ్డు రమేష్ ,కోటాన రమణ మొదలగు స్థానిక ఉమ్మడి ఎన్ డి ఏ మహా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్య ఒక్కటే వ్యక్తి గౌరవాన్ని పెంచుతుంది

### : ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



రావికమతం, జులై 11, మేజర్‌న్యూస్: సమాజంలో వ్యక్తి గౌరవం,గుర్తింపు ఉన్నత విద్యుత్ తోనే సాధ్యమని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా గురువారం ఆయన రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్తకోట పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు దీనిలో భాగంగా ప్రాథమిక స్థాయిలో పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, బ్యాగులు, షూస్ ఉచితంగా అందించడమే కాక రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పంపిణీ చేస్తున్నమన్నారు. పాఠశాలలో మౌలిక సౌకర్యాలకు అవసరమైన నిధులు మంజూరు చేస్తూనే తల్లికి వందనం పథకంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఏటా 13 వేల రూపాయలు ప్రోత్సాహంగా అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు మెరుగైన వేతనం, గౌరవాన్ని కూడా ఇస్తున్నామని వివరించారు. రాష్ట్రానికి పేరు తెచ్చే అత్యుత్తమ వృత్తి లోకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పంపే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులను సన్మానించారు. అంతకుముందు తల్లిదండ్రులుకు మ్యూజికల్ చైర్, టాగ్గాఫ్ వార్ పోటీలను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చైర్మన్ భూసాల అప్పారావు, వైస్ చైర్మన్ బండారు స్వాతి, సూపర్ సర్పంచ్ గంజి మదినాయుడు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాపర్తి త్రినాధ్ కుటుంబానికి 10,000ఆర్థిక సాయం చేసిన గండి బాబ్జి



**సబ్బవరం, జూలై 10, మేజర్‌న్యూస్:**దసబ్బవరం మండలంలో గల ఎరుకు నాయుడుపాలెం గ్రామంలో, గ్రామంలో క్రియాశీలక కార్యకర్త రాపర్తి త్రినాధ్ మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించిన, పెందుర్తి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి , తెలుగుదేశం పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని, తన సొంత నిధులు 10,000 ఇవ్వడం జరిగింది,, ఈ కార్యక్రమంలో, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, బరిని కాన సాయినాధరావు, ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ పీబీవీఎస్ రాజు, ఎక్స్ ఎంపీపీ గండి దేవుడు, మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాలు నాయుడు , మండల తెలుగు యువత అధ్యక్షులు బలిరెడ్డి అప్పారావు, మాజీ ఉపసర్పంచ్ రాపర్తి బాబురావు, గవర సత్యనారాయణ, చల్లా అప్పలనాయుడు , ఈపు అప్పలరాజు, తదితరు నాయకులు పాల్గొనడం జరిగింది.

## లిలూపిన్ ఫార్మా పరిశ్రమ ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలి



**పరవాడ, జూలై 10, మేజర్‌న్యూస్:** జె ఎన్ ఫార్మసిటీలో 8వ తేదీ అర్ధరాత్రి జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి తీవ్ర అస్వస్థతకు గురైన పి లక్ష్మణ్ కుమార్ మెరిగైన వైద్య సేవలు అందించాలని ఫార్మాసిటీ స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. జరిగిన ప్రమాద విషయాన్ని యాజమాన్యం బయట ప్రపంచానికి తెలియకుండా వ్యవహరించిందని దీని మీద విచారణ చేసి వైద్య సేవలు పొందుతున్న కార్మికుడికి మెరుగైన వైద్య సేవలతో పాటు కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని భద్రతా ప్రమాణాలు వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గని శెట్టి అన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవెన్యూ, పోలీస్ శాఖ విచారణ చేసి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## అల్లరి వద్దు చదివే ముద్దు ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



**అచ్యుతాపురం, జూలై 10, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌లో భాగంగా ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం మోసయ్యపేట కేజీబీవీ పరిషత్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గారు..పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పాజిటివ్ పేరెంటింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై వసతులు కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శారద కుమారి బాధ్యతలు స్వీకారం



**నర్సీపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా. జి శారద కుమారి ( ఎఫ్ ఏ సి )బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన శారదా కుమారిని డి ఇ ఈశ్వరరావు ఏఈ నరసింగరావు ఆఫీసు సిబ్బంది తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శారదా కుమారి మాట్లాడుతూ ఇప్పటివరకు అనకాపల్లి .విశాఖపట్నంలో పని చేశానని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో నర్సీపట్నం డివిజన్లో మంచిగా పని చేసి అభివృద్ధి వైపు దృష్టి పెట్టి నాయకుల దగ్గర మంచి పేరు తెచ్చుకుంటానని సిబ్బంది అందరూ సహకరించాలని ఆమె కోరారు..

## విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు బ్యాగులు పంపిణీ చేసిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, జూలై 10 మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం శివపురం లోని మోడల్ ప్రైమరీ పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటిఎం) 2.0 కార్యక్రమంలో గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సతీమణి, నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతల పద్మావతి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నదని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన బ్యాగులు, మూడు జతల యూనిఫార్ములు, అవసరమైన పాఠ్యపుస్తకాలు సమకూర్చిన విధానం విద్యకు పెట్టిన ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఈ వసతులు సమానంగా అందించిన విధానాన్ని ఆమె ప్రస్తావించారు. చదువులో పిల్లలు రాణించాలంటే ఉపాధ్యాయులు మాత్రమే కాదు, తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి మరింత ఉత్సాహాన్నిచ్చేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అధ్యక్షులు టీచర్ గోపీనాథ్ . పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ అధికారుల సమాధుల స్థలాలను పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్



**నర్సీపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మెయిన్ రోడ్ లో ఉన్న బ్రిటిష్ సైనిక అధికారుల సమాధుల ప్రాంతాన్ని గురువారం సాయంత్రం నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జ్ పఠాన్ షియాజ్ ఖాన్ పరిశీలించారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మండల న్యాయ సేవాధికార సంస్థకు అందిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నుండి సమాచారం సేకరించడం జరిగింది. తాజాగా పురావస్తు శాఖ నుండి సమాచారం కోసం ఆ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావుకు జారీ చేసిన నోటీసు మేరకు ఆయన గురువారం నర్సీపట్నం విచ్చేశారు. సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ ,మున్సిపల్ కమిషనర్ సురేంద్ర ,పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు,మండల సర్వేయర్ తదితరులు గురువారం సాయంత్రం సమాధుల ప్రాంతాన్ని పరిశీలించారు.న్యాయమూర్తి ఆదేశాల మేరకు సమాధుల ప్రాంతం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సురేంద్ర తెలిపారు. ఈ ప్రాంతాన్ని తమ శాఖ స్వాధీనం చేసుకున్నట్టుగా ఇప్పటికే ఒక నోటీసు జారీ చేసినందున ఆ స్థలంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని, నిధులు లభ్యతను బట్టి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫల్గుణరావు రావు తెలిపారు. బ్రిటిష్ సమాధులను పరిశీలన చేసిన వారిలో అల్లూరి పరిరక్షణ కమిటీ కన్వీనర్ పి వి .సత్యనారాయణ రావు. శివ నారాయణ రాజు. పోలీస్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జూలై 10 మేజర్‌న్యూస్:** బీ నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో బుధవారం ఉదయం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ 2.0 మీటింగ్ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు స్పీకర్ నీ హార్థికంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం ప్రధానంగా తల్లిదండ్రులకు విద్యపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు.దతల్లికి వందనం” కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని స్పీకర్ గారు తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే ముందు, స్కూల్‌కి వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి రూ.13,000 చొప్పున జమ చేశామని, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.8,700 కోట్లు ఖర్చు చేసినదని వివరించారు. అదనంగా రూ.2,000 పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం అందజేసినట్టు స్పీకర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగులు, బెల్టులు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు, షూస్, సాక్స్, యూనిఫార్మ్ వంటి అవసరమైన వస్తువులు సమగ్రంగా అందించామని స్పీకర్ వివరించారు. పదవ తరగతిలో 500 మార్కులకుపైగా సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం రూ.20,000ల చొప్పున ప్రోత్సాహకంగా అందించనున్నదని ఆయన చెప్పారు. విద్యార్థులను టీవీలు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచే బాధ్యత తల్లిదండ్రులదేనని స్పీకర్ స్పష్టం చేశారు. పిల్లలు చదువుకునే సమయంలో ఇంట్లో టీవీలు ఆపివేయాలని, చదువు ఒక్కటే నిజమైన ఆస్తి అని, అది ఎప్పటికీ పోదని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు, నాయకులు నెలకు ఒకసారి సమావేశమై పాఠశాల సమస్యలపై చర్చించవలసిన అవసరం ఉందని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఏ ఎల్ పురం జెడ్పీ హైస్కూల్‌ను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాలి కృష్ణ ప్రసాద్, స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు, సర్పంచ్ లోచుల సుజాత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి తత్వం... విశ్వవ్యాప్తం

**శివాజీ నగర్ షిరిడి సాయి మందిరానికి పోటెత్తిన భక్తజనం**

**అన్న సమారాధనకు భారీగా తరలివచ్చిన భక్తులు**



**పలాస, జూలై 10, మేజర్‌న్యూస్:** గురు పౌర్ణమి పురస్కరించుకొని పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి పలాస ఆర్టీసీ కాంప్లెక్స్,శివాజీ నగర్ లో వెలసి ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ ధర్మకర్త నిత్య అన్నదాత దువ్వాడ శ్రీధర్ ఆధ్వర్యంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి.ఆధ్యాత్మిక సద్గురువైన షిరిడి సాయి కి అశేష భక్తజనం గురు వందనం సమర్పించుకున్నారు.పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు,షిరిడి సాయి సంస్థాన్ వ్యవస్థాపక ప్రధాన ధర్మకర్త దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో ఉదయం ఐదు గంటలకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వాయునందన శర్మ ఆధ్వర్యంలో తొలుత వేద పఠనం, మూలమూర్తికి స్వప్నస తిరుమంజనం, ఆరాధన,సుదర్శన మూల గాయత్రి హోమం, నవ కలశ స్నాపనం,సహస్రనామార్చన,ధూప దీప నైవేద్య సమాప్తం చేశారు.తర్వాత షిరిడి సాయిబాబా కు విశేష పంచామృత అభిషేకాలతో పాటు అనేకమంది సాయి భక్తులచే సాయి సత్య వ్రతం నిర్వహించారు. ఆవు పాలతో పవిత్ర జనాలతో.. అష్టోత్తర కలశాభిషేకం,తులసి పూజ నిర్వహించారు. వివిధ రకాల పిండి వంటలతో బాబాకు ప్రత్యేక నివేదన,పంచ హారతులు సమర్పించారు.భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.స్వామివారికి ఈ ఏడాది విశేష అలంకారాలు చేశారు.బాబాకు ప్రత్యేక సింహాసనం,మకర తోరణాలతో అలంకరించారు.అదేవిధంగా పూలంగి సేవ, మధ్యాహ్నం కాకడ హారతి నిర్వహించి, వేలాదిగా తరలివచ్చిన భక్తులకు మహా అన్నదాన సమారాధన చేపట్టారు.గురు పౌర్ణమి సందర్భంగా శివాజీ నగర్ షిరిడి సాయి నాధుని పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బళ్ళ గిరిబాబు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి భావంతో మానసిక ప్రశాంతతో స్థిరమైన ఆలోచనలు సాధ్యమన్నారు.గురువు అనే పదానికి నిజమైన అర్థం తెలిపిన ఎందరో మహనీయులు వ్యాసభగవానుడు,షిరిడి సాయి నాధుడు,గౌతమ బుద్ధుడు పేర్లు చెప్పుకోవచ్చు అన్నారు.శ్రీ సాయినాధుని గుణగణాల్లో నిరాడంబరత చాలా ముఖ్యమైందని,ఆ విషయాన్ని బాబా జీవన విధానం మనకు మార్గదర్శకమన్నారు. సాయిబాబా ఆదర్శ ప్రాయుడైన సద్గురువుగా జీవించి సమాజానికి తన జీవితాన్ని ఒక సందేశంగా ఇచ్చి వెళ్లారని,దాన్ని మనం అందిపుచ్చుకోవాలన్నారు.షిరిడి సాయి బాబాను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్,శిష్ట కరణాల సంక్షేమ సంఘం ప్రతినిధి డబ్బీరు నాగు,ప్రముఖ వైద్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వర రావు,వైసిపి నేతలు వల్లభ వైకుంఠ రావు,గొర్లె వేణు,మరడ భాస్కర్ రెడ్డి, దువ్వాడ నవీన్ చౌదరి,అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మహిళా నాయకురాలు బద్రి సీతమ్మ యాదవ్ చెందిన పలువురు ప్రముఖులు,వ్యాపారులు, విద్యావేత్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభోపేతంగా గురుపౌర్ణమి వేడుకలు



**మెలియాపుట్టి, జులై 10, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండల కేంద్రం లోని షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవాలు గురువారం వైభవోపేతంగా జరిగాయి. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త కాళ్ల ప్రసాదరావు, ఆలయ అర్చకులు బాబావారికి ప్రత్యేక పూజభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ కాకడ హారతి, క్షీరాభిషేకం, పంచా మృతాభిషేకం, బాబా వారికి అలంకరణ కన్నుల పండువగా జరిగింది. అదేవిధంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అఖండ గురుచరిత్ర పారాయణ, భజనలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం సాయి మందిరం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 2000 మంది భక్తులు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరిం చారు. సాయంత్రం సంధ్యాహారతి ఆనంతరం బాబావారి పల్లకి సేవ, గురుపాదుకా పూజను భక్తజన కోలాహలం నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో మాడుగుల రమణయ్య, యెచ్చిన రాజమోహన్రావు మాస్టారు, దున్న పండరినాథ్, దున్న కుర్మ నాయకులు, మాడుగుల భీమారావు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధితో భవిష్యత్తుకు బాటలు

**–మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత**




**ఆమదాలవలస, జూలై 10, మేజర్‌న్యూస్:** విద్యారంగాన్ని అభివృద్ధి చేయటం కీలకమని అలాంటి రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకే నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలను చేపట్టారని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత అన్నారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. పిల్లలు బాగుంటేనే దేశం బాగుంటుందని, వారే భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. గత పాలకులు పాఠశాల గోడలపై పిల్లల పుస్తకాలపై తమ బొమ్మలను ముద్రించుకొని ఆదర్శాలను తుంగలో తొక్కారని వైసీపీని విమర్శించారు. గురు పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉమ్మడి కృషి కీలకమని అన్నారు. ముందుగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ జ్ఞాపికలు అందించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తల్లిదండ్రులు అధ్యాపకులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ క్రమంలో పలువురు తల్లిదండ్రులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. అలాగే కళాశాలలో వసతుల కోసం విద్యార్థులు వివరించారు. సీఐ పి సత్యనారాయణ కళాశాలలో విద్యా ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. రోటరీ గవర్నర్ నర్సింగరావు, జాతీయ సేవా పథకం ప్రతినిధి జలుమూరు రవిబాబు కార్యక్రమానికి నిర్వ హించారు. అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆమదాలవలస, జూలై 10, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం సబ్ స్టేషన్ పరిధిలో గల రొట్టవలస ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ లైన్లు నిర్వహణ వలన శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడ్ యోగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలో ఉన్న కొండవలస, పెద్దపాలెం, పాలవలస, వెంకటాపురం, రావివలస, పురుషోత్తపురం, అలమజీపేట తదితర గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## ఘనంగా వ్యాస పౌర్ణమి వేడుకలు



**పలాస, జూలై 10, మేజర్‌న్యూస్:** పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వ్యాస పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జే.వెంకటలక్ష్మి ముఖ్య తిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాస మహర్షి వేదాలను సంకలనం చేసి అష్టాదశ పురాణాలుగా రూపాంతరం చేశారని,ఈ పురాణాలు భగవంతుడిని చేరే మార్గాన్ని మనకు చూపిస్తున్నాయని అన్నారు.ఆయన రచించిన మహాభారతం కూడా మన సాంస్కృతిక ధరోహరంగా నిలిచింది అని తెలిపారు.విద్యార్థులు వ్యాస మహర్షిని పూజించడం ద్వారా గురు బలం లభిస్తుందని సూచించారు. అలాగే విద్యాభివృద్ధి కోసం దక్షిణామూర్తి స్తోత్రాన్ని పఠించి,దత్తాత్రేయుని పూజించడం వల్ల విద్యాబుద్ధులు పెరుగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పూజా కార్యక్రమాలు,సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

## విద్యారంగంలో దేశంలోనే విప్లవా త్మాక మార్పులు

**బలద మెగా పేరెంట్స్ మీటింగ్‌లోఎమ్మెల్యే మామిడి**



**కొత్తూరు, జులై 10, మేజర్‌న్యూస్:** దేశంలోనే ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలో విప్లవత్మాక మార్పులు తీసుకొని రావడం జరిగిందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కొత్తూరు మండలం బలద ఉన్నత పాఠశాల లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలలో ఎన్నడూ లేని విధంగా హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డు (విద్యాశాఖ విద్యార్థి సమగ్ర ప్రగతి పత్రం)లను అందించ నున్నదని ఆయన అన్నారు.పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తో సమావేశాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు నైపుణ్యం పెరిగి విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు.మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి మెగా పేరెంట్స్ సమావేశాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం లో కుటుంబంలో ఒక్కరికే అమ్మవడి ఇవ్వగా కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్న అందరికి తల్లికి వందనం వర్తించేలా చర్యలు తీసుకొన్నారని అన్నారు కార్యక్రమంలో మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు, ఆగతముడి అరుణ్ కుమార్ , తహసీల్దార్ కే బాలకృష్ణ ,మాతల గాంధీ ,మండల విద్యా శాఖధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవఎన్నిక



**నర్సీపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం న్యాయవాద సంఘం 2025-26 సం: నకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవంగా అయ్యింది. గురువారం స్థానిక కోర్టు సముదాయం లో ఎన్నికల అధికారి పొక్కునూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశంలో మెజార్టీ సభ్యులు గత పాలక వర్గమును కొనసాగించుటకు ఆమోదము తెలపటముతో అన్ని పదవులు ఏకగ్రీవం అయినట్లు తెలిపారు. అధ్యక్షులు గా మెట్టా ప్రభాకర్, కార్యదర్శి గా అనిమిరెడ్డి శివకృష్ణ, ఉపాధ్యకులుగా కోసూరి అప్పలనాయుడు, సంయుక్త కార్యదర్శి గా వాసవి దత్తా, కోశాధికారి గా కె.వి రమణ, లైబ్రేరియన్ గా యం.గోవర్ధనగిరి ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పొక్కునూరి నరసింహం, గొలుసు శంకర్ రావు, రావాడ సత్యనారాయణ, కె. అర్. వి సత్యనారాయణ. బుల్లి దొర. ఎస్.కె నాయుడు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎంపీపీ స్కూల్లో ఘనంగా మెగా పేరెంట్స్ డే

### ముఖ్య అతిథిగా సర్పంచ్ శిరీష



**నర్సీపట్నం, జూలై 10, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం ఎంపీపీ స్కూలులో మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 2.0 ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాకవరపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ అల్లంపల్లి శిరీష సర్పంచ్ అల్లంపల్లి శిరీష మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం వలన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడం, తద్వారా విద్యార్థుల విద్యా మరియు వ్యక్తిగత ఎదుగుదలకు తోడ్పడటానికి, విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తన మరియు ఇతర ముఖ్య విషయాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఎప్పటికప్పుడు తెలియజేయడానికి చక్కని వేదికగా ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ లాలం రాము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి ,విద్యా కమిటీ చైర్మన్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### సిఐ.అల్లు స్వామి నాయుడు



**కశింకోట, జూలై 10, మేజర్‌న్యూస్:** విద్యార్థులార కష్టపడి కాకుండా ఇష్టపడి చదవండాని కశింకోట సిఐ స్వామి నాయుడు విద్యార్థులకు సూచించారు. మండలంలోని తీడ గ్రామంలో ప్రభుత్వ శాఖల అనుమతులతో 2025-26 విద్యాసంవత్సరం నుండి ప్రారంభించిన "విజన్ వ్యాలీ స్కూల్ "నందు గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ స్కూల్ కమిటీ చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కశింకోట సిఐ స్వామి నాయుడు విచ్చేసారు. ఈ సందర్భంగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలియచేసారు. సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ మోసాలు,మత్తు పదార్థాల వినియోగం వాటి వలన జరిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించారు. సంస్థ ప్రిన్సిపల్ శైలజ, కరస్పాండెంట్ ఏం.ఎస్.నాయుడు మాట్లాడుతూ నూతన విద్యా సంస్థ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దే విధంగా సకల సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**ఆరిలోవ, జూలై 10, మేజర్‌న్యూస్:** లక్షలాదిగా భక్తుల సందోహంతో తరలివచ్చిన సింహాగిరి ప్రధక్షిణం మహిమోన్వితం. ఇంతటి బృహత్తర ఘట్టానికి భక్తుల ఆకలి తీర్చేందుకు మేమున్నామంటూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరు ధన్యులే. అయితే ఈ మహోన్నత కార్యక్రమంలో మేము సైతం అంటూ చేయి చేయి కలిపి సుమారు 5 వేల మంది భక్తులకు ఆరిలోవ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు సింహగిరి భక్తులకు భోజన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయంత్రం గం. 6 నుండి సాగిన ఈ కార్యక్రమం రాత్రి సుమారు 12 గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ పాల్గొని వారి చేతుల మీదుగా భోజన వితరణ చేశారు. భక్తులు సంతృప్తిగా భోజనం చేసి వెళ్లడం సంతోషాధాయకమని, ఈబృహత్తర కార్యక్రమం నిర్వహించిన పాత్రికేయులను కార్పొరేటర్ సునీత అభినందించారు. ముమ్మందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ఆరిలోవ ప్రెస్ క్లబ్)సభ్యులు, స్థానిక యువత పాల్గొన్నారు.

## 87వ వార్డులో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్

### ముఖ్య అతిథులుగా టిడిపి కార్యదర్శి జగన్నాథం (జగన్)



**గాజువాక, జూలై 10, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశంసారం తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం (జగన్) గారు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కణితి, వడ్లపూడి, దుగ్గాపూవాణిపాలెం, అప్పికొండ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఒకే చోట కలిసే ఓ మంచి కార్యక్రమం విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారు తీసుకున్నారని. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఆటలు పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేరిట మొక్కలు నాటడం జరిగిందని, మొక్కలు నాటిన వారికి గ్రీన్ పాస్పోర్ట్ ఇవ్వడం జరిగింది. ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగవతం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, సీనియర్ నాయకులు పావాడ వెంకటరమణమూర్తి, ద్రోణాద్రి అప్పలనాయుడు, కణితి ఈశ్వరరావు,జాన్ రమేష్, కడుపుట్ల శ్రీను, పివిఎన్ మూర్తి, దాలయ్య, ఎస్. కిరణ్,సుందర్ సునీల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐదవ వార్డు మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్‌లో పాల్గొన్న కార్పొరేటర్ మొల్లి హేమలత



**మధురవాడ, జూలై 10, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ (తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం) 5 వ వార్డులో గల పరదేశి పాలెం, బోరవాణి పాలెం, మారికవలస, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ, శివశక్తి నగర్, బొట్టవానిపాలెం, నగరం పాలెం, సాయిరాం కాలనీ లలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం వలన పిల్లల భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దే విధంగా ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్య శాఖ పై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండేటట్టు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో పిల్లలకు పుస్తకాల కిట్లను అందిస్తున్నారని, శ్రీమతి డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న%శీ% పౌష్టిక ఆహారం అందిస్తున్నారని, గత ప్రభుత్వం నాడు నేడు పేరుతో అన్ని స్కూళ్లను నిర్వీర్యం చేసి నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేసిందని, దానిపై ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేశారని, తొందరలోనే అన్ని పాఠశాలలో సంపూర్తిగా నిర్మాణాలు పూర్తవుతాయని ఆమె అన్నారు. పిల్లల భవిష్యత్తులో తల్లిదండ్రులు తో పాటు ఉపాధ్యాయులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఉన్నత విద్యావంతులు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులును నియమిస్తుందని వారు అన్నీ విధాలగా శిక్షణ పొంది పిల్లలకు విలువలతో కూడిన విద్యను బోధిస్తారని, కావున తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించడానికి సంకోచించకూడదని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థితికి చేరుకున్నారని కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు.

## వైభవంగా నిర్వహించిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**సారవకోట, జూలై 10, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో జూనియర్ కళాశాలసారవకోట అలుదు చిన్న కిట్టాలపాడు సవర బొంతు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమబాలికల ఉన్నత పాఠశాలలు కిడిమి సారవకోట సారవకోట నవతల ప్రాథమిక పాఠశాలలో పాటు మండలంలో ఉన్న యూపీ స్కూల్ బద్రి వాంద్రాయి కిన్నెరవాడ మండలం మొత్తం పై ఉన్న అన్ని పాఠశాలల్లో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఆత్మీయ సమావేశము వైభవంగా నిర్వహించి పిల్లల పట్ల తల్లిదండ్రులు చూపించవలసిన బాధ్యతలు ఉపాధ్యాయులు విద్య పట్ల అందించవలసిన విద్యాభ్యాసము క్రమశిక్షణతో ఎలా మెలగాలి భవిష్యత్తు ఎలా బాగు చేసుకోవాలి తదితర అంశాలు పట్ల ఈ సమావేశంలో ప్రసంగించారు మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు హెచ్ఎంలు ఆర్ రామకృష్ణారావు తంపరామారావు ఆగతముడి రమేష్ కేజీబీవీ పాఠశాల లో ఇదే మాదిరి సమావేశం నిర్వహించారు తహసిల్దార్ కే విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు సవరబోతు బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏమి పాల్గొన్నారు ఇదే మాదిరి కార్యక్రమం నిర్వహించారు

## వైభవంగా ఆధ్యాత్మిక సత్సంగ సమావేశం

**సారవకోట, జూలై 10, మేజర్‌న్యూస్:** కిన్నెరవాడ గ్రామంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దివ్య క్షేత్ర సన్నిధి వద్ద ఆషాడ శుద్ధ పౌర్ణమి శుభ సందర్భంగా స్వామీజీ ఆధ్యాత్మికవేత్తలు వచ్చి ఈ ఆధ్యాత్మిక సత్సంగా సమావేశంలో పాల్గొని పురాణ భక్తి ప్రవచనాలు ప్రసంగించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎల్ సోమేశ్వరరావు బొబ్బిలి విశిష్ట అతిథిగా పెదగాడ అప్పలాచారి విశ్రాంతి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాలకొండ గౌరవ అతిథి బోయిన వెంకటరమణ ప్రవచనాకారులు బైరా అప్పన్న నరసన్నపేట జామి రామచంద్రరావు సర్పంచి సినిమా లక్ష్మణరావుహాజరైనారు ఆలయం పాత సేవకులు స్వామీజీ అర్చకులు సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు గురువారంనిర్వహించారు ఉదయం గోమాత పూజ కుంకుమ పూజలు నిర్వహించారు అన్నదానం చేయువారు సర్పంచ్ పంచి రెడ్డి రాంబాబు పద్మావతి సూర్యనారాయణ జ్ఞానేశ్వరి దంపతులు అన్నదానం సమర్పించారు

## గురువు పాదాలకు పాదాభివందనం



**టెక్కలి, జూలై 10, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ గురు పౌర్ణమి కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతుంది. అందులో భాగంగా మండలంలోని స్థానిక చిన్న బ్రాహ్మణ వీధిలో ఉన్న రాధామఠంలో శ్రీ మహంత్ మదన్ గోపాలదాస్ జీ మహారాజ్ కి గురువారం బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి విశిష్ట గురువులను దర్శించుకుని, వారి ఆశీస్సులు తీసుకొని పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనకి జన్మనిచ్చిన తల్లిదండ్రుల నుండి అక్షరాభ్యాసం చేసిన గురువుల నుండి మనకు తెలియని ఎన్నో విషయాలను తెలియజేసిన ప్రతి ఒక్కరూ గురువుగా భావించాలని తెలిపారు. బిజెపి పార్టీ దేశ మహర్షి జన్మదిన రోజున గురు పౌర్ణమి కార్యక్రమం చేపట్టే గురువులను పూజించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు బూరి నరేంద్ర, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు జన్ని పరమేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుపాన రాజ్ కుమార్ రెడ్డి, సర్పంచి ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు, సుజాత,ప్రధాన కార్యదర్శి శాసన పూరి శ్రీను, ఉపాధ్యక్షులు పిట్ట రామ్మోహన్ రావు, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు రమేష్,నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ సేవలో ఉన్న వారికి గుర్తించక తప్పదు



**నరసన్నపేట, జూలై 10, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక సేవతో కూడిన దైవ సేవలో ఉన్న వారికి గుర్తించక తప్పదని డాక్టర్ గొండు స్వామి బాబు అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ షిరిడి సాయి మందిరం భజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పలువురు వ్యక్తులను సన్మాన కార్యక్రమం స్వామి బాబు పాల్గొన్నారు. శ్రీ షిరిడి సాయి మందిరం భజన సేవా సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టి శిరిడి మందిరం అభివృద్ధికి కృషిచేయడమే కాకుండా నిత్యం భజన కార్యక్రమాలు కూడా నిర్వహించడం సేవలు నిమగ్నమైన పలువని గురు పౌర్ణమి సందర్భంగా సన్మానించడం కూడా అదృష్టమని ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గొండు స్వామి బాబు దంపతులు పొట్నూరు నీలం దంపతులు వెలమల భాస్కరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. మీరు ఆధ్యాత్మిక దైవ సేవలో కాకుండా భజన సేవా కార్యక్రమాలతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందిస్తున్నందుకు వీరికి సన్మానం చేసినట్లుగా పలువురు కమిటీ సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో షిరిడి భజన సేవ సంఘం కమిటీ సభ్యులు బోయిన ఆనందరావు, అంపోలాం వసంత కుమార్,పాపారావు, సదాశివుని క్రిష్ణ, సదాశివని ప్రభాకర్ రావు పొట్లూరు సాయిప్రసాద్, చింతు పాపారావు, తదితర షిరిడి భజన సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు గొండు స్వామి బాబు దంపతులు పొట్నూరు నీలం దంపతులు వి.భాస్కరరావు దంపతులు. పాల్గొన్న డాక్టర్ బాలగమురళి, డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, జడ్పిటిసి చింతు అన్నపూర్ణ రామారావ్ , పాగోటి రాజారావు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యం

### 11 కంపెనీలతో శ్రీ సర్వమంగళ ప్రైవేట్ ఐటిఐలో క్యాంపస్ డ్రైవ్




**టెక్కలి, జూలై 10, మేజర్‌న్యూస్:** ఈ క్యాంపస్ డ్రైవ్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే లక్ష్యమని వికాస్ జాబ్ ప్లేస్మెంట్ మేనేజర్ ఎన్ పవన్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సర్వమంగళ ప్రైవేట్ ఐటిఐలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు 11 పారిశ్రామిక శిక్షణ సంస్థలు కంపెనీలతో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. వికాస్ జాబ్ ప్లేస్మెంట్ మేనేజర్ ఎన్ పవన్ మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్ వి రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి,140 మంది విద్యార్థులకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్ సందర్భంగా ఐటిఐల సంస్థ అధినేతలు మాట్లాడుతూ విద్యా సంస్థల నుండి పరిశ్రమలకు మధ్య శాశ్వతమైన సంబంధాన్ని ఏర్పరచే లక్ష్యంతో ఇటువంటి డ్రైవ్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి అవకాశాల ద్వారా విద్యార్థులు నేరుగా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ప్లేసెమెంట్ సెల్ ప్రతినిధులు మాట్లాడుతూ టెక్నికల్ కోర్సుల ద్వారా పారిశ్రామిక శిక్షణ పొందితే, వారు త్వరితగతిన తమ భవిష్యత్తును మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. మధ్యతరగతి విద్యార్థుల శాశ్వత స్థిరత్వం కు ఇలాంటి కోర్సులే ఆధారమని వారు పేర్కొన్నారు. ఈ క్యాంపస్ డ్రైవ్ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే కాకుండా,పరిశ్రమలు%-%విద్యా సంస్థల మధ్య కలిసికట్టుగా అభివృద్ధికి దోహదపడే గొప్ప అవకాశమని సంస్థల యాజమాన్యం వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిఐల కరస్పాండెంట్స్ పైల నారాయణ రావు,సత్తారు మన్మధరావు, హెచ్ ఎస్ ప్రసాద్ తోపాటు ఆయా సంస్థల ప్రిన్సిపాల్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయ హుండీ లెక్కింపు



**టెక్కలి, జూలై 10, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయంలో భక్తులు హుండీలోకి వేసిన కానుకుల లెక్కింపును గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు జి.గురునాథరావు, టిపి.మనస్వి పర్యవేక్షణలో హుండీ తెరిచి లెక్కించగా 217 రోజులుకు గాను రూ. 33,850/- లభించిందని తెలిపారు. ఈ లెక్కింపులో దేవాదయ శాఖ సిబ్బంది, అర్చకులు, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**మెలియాపుట్టి, జులై 10, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టెక్కలి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శంకర్రావు తెలిపారు. 33/11 KV లైన్ సిస్టమ్ పనుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు పెద్ద పద్మాపురం, సుందరాడ, కోసమాల, లింగుపురం, చాపర, బందపల్లి, గోప్పిలి, మెళియాపుట్టి, దాసుపురం, జాడుపల్లి, మండల కేంద్రంలో ఇండస్ట్రియల్ ఫీడర్ తదితర గ్రామాల్లో పవర్ కట్ ఉంటుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.